నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
21 ఫిబ్రవరి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



కంటికి రెప్పలా చూసుకునే
# నాయకుడు జగనన్న

- బడుగు, బలహీనవర్గాలే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి బలం
- మీరు ముందుండి నన్ను నడిపించండి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- పార్టీ ఎస్సీ సెల్ తో ప్రత్యేక సమావేశం

వివరాలు 2లో

# మా భూమికి రక్షణ కల్పించండి

కలెక్టర్‌కు విన్నవించిన బాధితులు : పనులు నిలిపివేసిన అధికారులు





**కృత్తివెన్ను ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గరిపూడి పంచాయతీ తాడివెన్ను గ్రామ కాపురస్తుడు వాటాల సాంబమూర్తికి సంబంధించిన 2.5 ఎకరాల భూమిని పెద్ద గొల్లపాలెం గ్రామానికి చెందిన కృతివేంటి బాపిరాజు దౌర్జన్యంగా ఆక్రమించి గత రెండు రోజులుగా చేరువు తవ్వకాలు జరుగుతున్నట్లు మంగళవారం మిగతా 2లో



వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాలతో
# ఉజ్వల భవిష్యత్తు

ఉన్నత విద్యతో పాటు గౌరవంగా వివాహం జరిపించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఐదో విడత 294 మందికి రూ.2 కోట్ల 51 లక్ష 70 వేల లబ్ధి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ఆర్థిక అసమానతలు తొలగించాలన్న లక్ష్యంతో పాటు పేద తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించి గౌరవంగా వివాహాలు జరిపించేలా ప్రభుత్వం తోడ్పాటును అందించేందుకు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాన్ని అమలు చేస్తుందని ఐదొవ విడతలో భాగంగా జిల్లాలో 294 మందికి రూ.2 కోట్ల 51 లక్ష 70 వేల లబ్ధి కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. మిగతా 2లో...

# రూ.12 కోట్లతో
## కలెక్టరేట్ అభివృద్ధి

కలెక్టరేట్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన



వివరాలు 2లో...

బాల్యవివాహాలు నిషేధానికి..
# ప్రభుత్వం కృషి



4

- ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం ప్రోత్సాహకం
- వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా నిధులు జమ చేసిన సీఎం జగన్
- 303 మంది నూతన వధూవరులకు నిధులు విడుదల

చేబ్రోలులో..
# నిషేధించిన సిగరెట్స్ స్వాధీనం

రూ.1.14 లక్షల విలువ చేసే సిగరెట్లు పట్టివేత



వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

## మా భూమికి రక్షణ కల్పించండి



బాధితుడైన సాంబమూర్తి వారి కుమార్తెలు కలెక్టర్, రెవిన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కార్యాలయా అధికారులు స్థానిక రెవిన్యూ సిబ్బందికి పనులు నిలిపివేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. బాధితుడు సాంబమూర్తి ఈ భూమిని తన కుమార్తెలకు పసుపు కుంకుమల కింద ఇవ్వటం జరిగిందని ఈ భూమిని పడమరగా ఉన్న బంజర భూమిని ఆ భూస్వామి అక్రమంగా చెరువులు తవ్వేస్తున్నాడని దానివల్ల మా కూతుర్ల జీవితాలు ఇబ్బందుల్లో పడే పరిస్థితిలు ఉన్నాయని వాపోయారు. దీనిపై గత రెండు రోజుల క్రితం పోలీస్, రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా పనులు ఆపకపోవడంతో కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అక్రమంగా చెరువుల తవ్వుతున్న భూస్వామి మాపై దాడి చేయడమే కాకుండా ఫోటోలు తీస్తున్న మా సెల్ ఫోన్లు సైతం చెరువులో పడేశారని ఫిర్యాదుల పేర్కొన్నారు. రాత్రిపూట కూడా చెరువులు తవ్వేస్తూ మా భూముల్లోకి రావద్దు అని వేడుకుంటున్న ఆ భూస్వామి ఒర్లగొందితిప్ప గ్రామానికి చెందిన కొంతమంది మనుషులతో మా పై దాడి చేసి బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక అధికారులు భూస్వామికే కొమ్ముకాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూమి నా కూతుర్ల జీవితాల మీద ఆధారపడి ఉందని దయచేసి మా భూమిని ఆక్రమించుకుంటున్న ఆ రైతుపై చర్యలు తీసుకోవాలని అర్జీలో విన్నవించారు.

దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివప్రసాద్‌ను వివరణ కోరగా అర్జీదారుడు సాంబమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నత అధికారులు ఇచ్చిన ఆదేశాలు మేరా పనులు నిలిపివేయడం జరిగిందని సర్వే నెంబర్లు సరిపోలడం లేదని సర్వే చేసి నిజ నిర్ధారణ జరిగే వరకు పనులు నిలిపివేసినట్లు తెలిపారు. మంగళవారం ఎస్సై నాగరాజు తో కలిసి వివాదాస్పద స్థలానికి వెళ్లి ఇరువురితో మాట్లాడి పనులు నిలిపివేసినట్లు ఆయన వివరించారు.

## చేబ్రోలులో నిషేధించిన సిగరెట్స్ స్వాధీనం

### రూ.1.14 లక్షల విలువ చేసే సిగరెట్లు పట్టివేత

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా చేబ్రోలులో అక్రమంగా అనుమతులు లేని నిషేదించబడిన సిగరెట్లను విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా అమ్ముచున్నారని వచ్చిన సమాచారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్. ఆదేశాల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో మంగళవారం విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారులు స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులతో కలసి గుంటూరు జిల్లా చేబ్రోలు లోని వేంకటేశ్వర రావు కిరాణా షాప్ లో తనిఖీ చేసినారు. సదరు షాపులో షాపు యజమాని పూర వేంకటేశ్వర రావు అనుమతులు లేని నిషేదించబడిన, ఆరోగ్యమునకు హానికరమైన వివిధ బ్రాండ్ల సిగరెట్లను అమ్ముతున్నట్లు గుర్తించారు. “ప్యారిస్ సిగరెట్లు” 180 ప్యాకెట్స్,“గోల్డ్ విమల్ సిగరెట్లు” 620 ప్యాకెట్స్ “గోల్డ్ విమల్” ప్రీమియం సిగరెట్లు” 470 ప్యాకెట్స్,”మిడ్లాండ్ సిగరెట్లు” 20 ప్యాకెట్స్ మొత్తం విలువ రూ.1,14,500/- గల సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని పైన చట్టం 2003 సెక్షన్ 20 (2) క్రింద చేబ్రోలు పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేశారు. పై తనిఖీల లో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.శ్రీహరి రావు, స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన జనసేన నేత గయాసుద్దీన్



**విజయవాడ, మేజర్ న్యూస్:** జనసేన రాజకీయ వ్యవహారాలు కమిటీ చైర్ పర్సన్ నాదెండ్ల మనోహర్ ను జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ (ఐజా) మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తెనాలిలోని నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో ఆయనను గయాసుద్దీన్ కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపు కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని మనోహర్ కు గయాసుద్దీన్ వివరించారు. అలాగే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిస్థితులను పరిస్థితులను కూడా నాదెండ్ల మనోహర్ కు ఆయన వివరించారు.

# కంటికి రెప్పలా చూసుకునే నాయకుడు జగనన్న

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బడుగు, బలహీనవర్గాల వారందరినీ కంటికిరెప్పలా చూసుకునే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు చంద్రమౌళినగర్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగంతో మంత్రి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని గర్వంగా చెప్పుకునేలా పరిపాలన సాగిస్తున్న సీఎం జగనన్న అని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో ప్రజలను ఎప్పటికీ, ఎవరూ వేరు చేయలేరని స్పష్టం చేశారు. ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా బడుగు, బలహీనవర్గాల వారు ఆర్థికంగా ఎదిగేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికి కనీస అవసరాలైన ఇళ్లు, మంచి విద్య, మంచి వైద్యం.. ఇవన్నీ ఉచితంగా అందేలా చేస్తున్న గొప్ప ప్రభుత్వం తమది అని చెప్పారు. రాష్ట్రంలోని పేదలంతా ఎలాంటి భయాందోళనలు లేకుండా, ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా సంతోషంగా ఈ రోజు జీవిస్తున్నారని, అందుకు తమ ప్రభుత్వ విధానాలే కారణమని వివరించారు.

### వచ్చే ఎన్నికల్లో పశ్చిమలో గెలుపే మన లక్ష్యం కావాలి

గడిచిన రెండు ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేకపోయిందని మంత్రి తెలిపారు. అందుకు గల కారణాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోపాలను సరిచేసుకుని, సమస్యలను పరిష్కరించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో కలిసి పనిచేస్తే గెలుపు సులువు అవుతుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గెలిచి చూపాల్సిన అవసరం ఉందన్నారు. గెలుపు కోసం తాను చేయాల్సిందంతా చేస్తానని, నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాల వారందరికీ మరింత మేలు చేకూరుతుందని వెల్లడించారు.

### చిలకలూరిపేటలో ఎస్సీలకు అందలం

చిలకలూరిపేట నియోజకవర్గ చరిత్రలో తొలిసారి ఒక బీసీ మహిళనైన తనను పోటీలో నిలిపిన ఘనత ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని మంత్రి విడదల రజిని తెలిపారు. ఒక బీసీ మహిళగా తాను పోటీ చేస్తే.. బీసీలు, ఎస్సీలు అంతా తామే పోటీ చేసినట్లుగా భావించి కష్టపడి పనిచేసి గెలిపించారని గుర్తుచేసుకున్నారు. వారి కష్టాన్ని వృథా కానీయరాదనే లక్ష్యంతో తాను పనిచేశానన్నారు. చిలకలూరిపేట మార్కెట్ యార్డు చరిత్రలో తొలి సారి ఎస్సీలను చైర్మన్ చేశామని తెలిపారు. వరుసగా రెండు సార్లు ఇద్దరు ఎస్సీలను మార్కెట్ యార్డు చైర్మన్ పీఠం కూర్చోబెట్టామంటే అది జగనన్న పరిపాలనా సంస్కరణల వల్లనే సాధ్యమైందని వెల్లడించారు. గుంటూరులోనూ బీసీలు, ఎస్సీలు గొప్పగా తలెత్తుకుని తిరిగేలా పనిచేస్తానన్నారు. చిలకలూరిపేట పట్టణం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని తన సొంత ఖర్చుతో ఏర్పాటుచేసి బడుగు, బలహీనవర్గాల ఆత్మగౌరవాన్ని రెట్టింపు చేశామన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు పశ్చిమ నియోజకవర్గంలోనూ వచ్చేలా చేస్తానని స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసి పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు, జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు బోడపాటి ఉషారాణి కిషోర్, అందుగుల సంతోష్, గురవయ్య. ఈచంపాటి వెంకటకృష్ణాచారి, గేదెల రమేష్, మార్కెట్ బాబు, యోగేశ్వరరావు, ఐటీ విభాగ అధ్యక్షుడు మాదాస్ కిరణ్, మహిళా విభాగ అధ్యక్షురాలు గనికపాటి ఝాన్సీ, యార్డ్ డైరెక్టర్ ప్రభు, ఎస్సీ నాయకులు అత్తోట జోసెఫ్, స్టాలిన్, క్లస్టర్ ఇంఛార్జీలు బందా రవీంద్రనాథ్, నూనె ఉమామహేశ్వరరెడ్డి, బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాలతో ఉజ్వల భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల కింద 2023, అక్టోబర్ -డిసెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన జంటలకు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమచేశారు. ఈ కార్యక్రమానికి వర్చువల్గా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్దిదారులతో కలిసి వీక్షించిన అనంతరం 5వ విడతకు సంబంధించి 294 మంది లబ్దిదారులకు 2 కోట్ల 51 లక్ష 70 వేల లబ్ధి మెగా చెకన్ను లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా లబ్ది దారులను పారదశకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, విభిన్న ప్రతిభావంతులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు చెందిన ఆడపిల్లలకు వైఎస్సార్ కళ్యాణమస్తు ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్సార్ షాదీ తోఫా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. బాల్య వివాహాలను నివారించడం, పిల్లలు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పథకాలకు అర్హతలను నిర్దేశించినట్లు వివరించారు. మహిళల జీవితంలో వివాహం అనేది బృహత్తర కార్యక్రమం అన్నారు. వారి జీవితాలను మలుపు తిప్పేది వివాహ వ్యవస్థేనన్నారు. పేద తల్లిదండ్రులు గౌరవప్రదంగా పిల్లల వివాహాలను జరిపించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఐదో విడతలో భాగంగా జిల్లాకు చెందిన 294 మందికి రూ. 2 కోట్ల 51 లక్ష 70 వేల లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. వీరిలో బీసీలకు చెందినవారు 101 మంది, ఓసీలకు చెందినవారు ఒకరు, ఎస్సీలకు చెందిన వారు 134 మంది, ఎస్టీ 15 మంది, మైనారిటీ 43 మంది ఉన్నట్లు తెలిపారు. విద్యద్వారా జీవితాలను ఉన్నత స్థితికి చేర్చవచ్చనే ఉద్దేశంతో విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన వంటి విప్లవాత్మక పథకాలను అమలుచేస్తోందని.. వీటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి ఆర్థికంగా ఎదగాలని నూతన వధూవరులకు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి బి. విజయభారతి, బట్రాజ్ కార్పొరేషన్ చైర్మన్ కె. గీతాంజలి దేవి, లిడ్ క్యాప్ డైరెక్టర్ ఝాన్సీ, వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.12 కోట్లతో కలెక్టరేట్ అభివృద్ధి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా కలెక్టరేట్ కాంపౌండ్ చుట్టూ రు.1.90 కోట్ల ముడా నిధులతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నాని, ముడా చైర్ పర్సన్ బొర్ర వెంకట నాగదుర్గ లక్ష్మి భవాని, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మలతో కలసి మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో భూమి పూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ కలెక్టరేట్ అవరణలో చుట్టూ ప్రహరీ కట్టాలని ఎప్పటినుండో అనుకుంటున్నామని అన్నారు. వర్షాలకు ఆవరణలో పల్లంలో నీరు నిలిచి భవనాలు దెబ్బతింటున్నాయని అన్నారు. కలెక్టరేట్ అభివృద్ధికి అందుబాటులో గల నిధులు గురించి విచారించడం జరిగిందన్నారు. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్స్ (డిఎంఎఫ్) నుండి అందరు ఏమ్మెల్యే లను అడుగగా వారు అంగీకరించడంతో, 4 కోట్ల వరకు శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడ)లో మరికొన్ని ఫండ్స్ వుండటంతో శాసన సభ్యులను కోరగా వెంటనే 2 కోట్ల నిధులు యివ్వడానికి అంగీకరించారన్నారు. ఈ గోడ నిర్మాణానికి 2 కోట్ల నిధులు ఇచ్చిన పేర్ని నాని కి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు తాగునీరు టాయిలెట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించే నిమిత్తం ముందుగా ప్రహరీ ప్రాముఖ్యం కాబట్టి ఈ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. వార్డు, గ్రామ సచివాలయం వచ్చిన తర్వాత ఉద్యోగులు బాగా పెరిగారని, అందరినీ ఒకచోట వుంచి మీటింగ్ పెట్టడానికి లేదా శిక్షణ ఇవ్వడానికి గాని సరియైన స్థలం లేకపోవడంతో డిఆర్డిఏ నిధులు 5 కోట్లతో ఆ భవనాన్ని కూడా నిర్మాణం చేస్తున్నట్లూ తెలిపారు. ఈ విధంగా కలెక్టరేట్ అభివృద్ధికి 12 కోట్ల వరకు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. బందరు శాసనసభ్యులు పేర్ని నాని మాట్లాడుతూ బందరు కీర్తి గతంలో చాలా బాగా వుంది, విజయవాడ నీడలో మరుగున పడిపోయిందన్నారు. ఏళ్లతరబడి విజయవాడలోనే అధికారులు ఉండిపోవడంతో యిక్కడి భవనాలు శోభ కోల్పోయాయని, కలెక్టర్ రాజాబాబు వచ్చిన తర్వాత జిల్లా కేంద్రం అయ్యి వుండి యిలా మసకబారి పోతుందని కలెక్టర్ ముందుకు వచ్చి నాతో చర్చించడం జరిగిందన్నారు. సహజంగా రాజకీయ నాయకులు ప్రజల కోసం ఏదైనా ఖర్చు పెడితే ఓట్ల కోసం కావొచ్చు, కానీ కలెక్టర్ అభివృద్ధి కోసం నన్ను ఒప్పించి తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. పూర్వపు కలెక్టర్ ఏవీఎస్ రెడ్డి తర్వాత నేటి కలెక్టర్ రాజాబాబు తన పనితీరుతో ముద్ర వేసుకున్నారని, ఎల్లప్పుడూ మచిలీపట్నం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వుండి పోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శీలం భారతి, బందరు ఆర్‌డిఓ‌ఎం వాణి, ఆర్అండ్‌బి ఈఈ కె. శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి గౌరవం లేదు







**గతంలో అంగీకరించిన డిమాండ్ల అమలులో అతీ గతీలేదు**

**11 జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు...చాయ్, బిస్కెట్లకే పరిమితం**

**ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం సడలింది...**

**చలో విజయవాడ కు సిద్ధం కండి**

**ఏపీ జేపసీ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు**

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఏదైనా ఒక సంస్థలో ఒక ఉద్యోగి పనిచేసే క్రమంలో ఆ సంస్థ యజమానికి లేదా బాధ్యులకు ఆ ఉద్యోగ పట్ల కనీస గౌరవం ఉంటుంది, ఒక ప్రభుత్వ ఉద్యోగిని మాత్రం ప్రస్తుత ప్రభుత్వం కనీస గౌరవం, మానవత్వం లేకుండా వ్యవహరించిన ప్రభుత్వాన్ని తన 43 ఏళ్ల ఉద్యోగ జీవితకాలంలో ఎన్నడూ చూడలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమాఖ్య (ఏపీ జెఏసి) చైర్మన్ బండి శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 14వ తేదీ నుంచి దశల వారీగా నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమం మంగళవారం గాంధీనగర్ లోని ధర్నా చౌక్ లో జరిగింది. ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల తరపున ప్రభుత్వ ప్రతినిధులతో జరిగిన సమావేశాలలో ప్రభుత్వం చాలా అందమైన అబద్దాలతో ఉద్యోగులను ఇప్పటివరకు మోసం చేసుకుంటూ వచ్చిందన్నారు. ఇందుకు కొన్ని ఉదాహరణలు కూడా ఉన్నాయన్నారు. తమకు రావలసిన డి ఎ ఎరియర్స్ నిధులు చేయాలని కోరిన సమయంలో "ఎందుకండీ మా ప్రభుత్వం 12 పి ఆర్ సి కమిషన్ మన్మోహన్ సింగ్ నేతృతంలో ఏర్పాటు చేస్తున్నాం" అని చెప్పిన సంగతి గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు ఆ కమిషన్ కి కనీసం కార్యాలయం కోసం ఒక గదిని కూడా ఏర్పాటు చేయని ప్రభుత్వం తమ డిమాండ్లను చెప్పిన మాట ప్రకారం పరిష్కరించలేదని నిర్ధారణ అయ్యాకే తాము నిరసన బాటను ఎంచుకున్నామన్నారు.ఇప్పటివరకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకం ఉద్యోగులలో క్రమక్రమంగా సడలిపోతోందన్నారు. గతంలో ప్రభుత్వమే అంగీకరించిన డిమాండ్లపై ఇప్పటివరకు అతీగతీ లేదన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం వాయిదాలతోనే కాలం గడిపింది తప్ప ఒక్క సమస్యను కూడా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించలేదన్నారు. తాము కూడా ఇప్పటివరకు ప్రభుత్వం విధించిన గడువులను గౌరవించామన్నారు. తమ ఉద్యోగులు పని చేస్తున్న కార్యాలయాల్లో స్టేషనరీ ఖర్చులు కూడా ఉద్యోగులే భరిస్తున్నారన్నారు. ఇటువంటి దుర్గతి మరే రాష్ట్రంలోనూ లేదన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఉద్యోగులు పోరాడి సాధించుకున్న చట్టపరమైన ప్రయోజనాలను కూడా ఈ ప్రభుత్వం కుదించివేసిందన్నారు. ఒకే ఒక్క విషయంలో మాత్రం ఈ ప్రభుత్వాన్ని ఉద్యోగులందరూ అభినందించాల్సిందే నన్నారు. ఏ ప్రభుత్వ హయాంలోనూ ఒకటి లేదా రెండు జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాలకు మించి జరిగేవి కావన్నారు. కానీ ఈ ప్రభుత్వం 11 సార్లు సమావేశాలు నిర్వహించిందన్నారు. కానీ ఒక్క సమస్య కూడా పరిష్కారం లేని చాయ్ బిస్కెట్ సమావేశాలుగానే మిగిలిపోయాయన్నారు. తాము ఉద్యమానికి సిద్ధమని ప్రకటించిన ప్రతిసారి ఒక జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం అంటూ హడావిడి చేయడం మినహా ఈ ప్రభుత్వం ఉద్యోగులకు ఏమీ ప్రయోజనం చేకూర్చలేదన్నారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులు చాలా దయనీయమైన పరిస్థితుల్లో జీవితం గడుపుతున్నారన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల వద్ద ప్రస్తావించినప్పుడు వాళ్లంతా మా వాళ్లే... వాళ్లని మేము బాగా చూసుకుంటామంటూ ప్రగల్భాలు పరికారన్నారు. కానీ వాస్తవ పరిస్థితుల్లో వారి క్రమబద్ధీకరణ అంశం సచివాలయంలోని ఉన్నత స్థాయి ఉద్యోగులు వెలిబుచ్చిన అసాధ్యమైన సందేహాలకు బలైపోయిందన్నారు. వారికి వచ్చే సందేహాలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘ నాయకుల వద్ద సమాధానం దొరకదన్నారు. ఉద్యోగులకు మంచి చేయాలనే సంకల్పం ఈ ప్రభుత్వానికి లేదని మాకు కాస్త ఆలస్యంగా అర్థమైందన్నారు. ఈనెల 27వ తేదీన జరగనున్న బి ఆర్ టి ఎస్ రోడ్డు మహా ఆందోళన కార్యక్రమానికి ముందే తమ అపరిష్కృత సమస్యలకు ఉద్యోగుల సంతృప్తి మేరకు పరిష్కారం కాకపోతే ఈ మహా ఆందోళన ద్వారా ప్రభుత్వానికి ఒక గట్టి సమాధానం ఇవ్వాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ ఉద్యోగ జీవితంలో సంపాదించుకున్న నగదు దుబారా కాకుండా రాజ్యాంగ రూపకర్తలు ఉద్యోగుల నుంచి కొంత మినహాయించి ప్రభుత్వం దగ్గర దాచుకుంటే అత్యవసర పరిస్థితుల్లో అక్కరకు వస్తాయని లక్ష్యంతో రూపొందించిన ప్రావిడెంట్ ఫండ్, జిపిఎఫ్ వంటి నిధులను ప్రభుత్వమే కాజేస్తుంటే... "కంచే చేను మేసిన" సామెత గుర్తుకొస్తోంద న్నారు. తాము ప్రభుత్వాన్ని ఒక్క రూపాయి కూడా అడగడం లేదని కేవలం తాము దాచుకున్న డబ్బులు మాత్రమే అడుగుతున్నామన్న విషయం పౌర సమాజం గుర్తించాలన్నారు.. ఈ ఆందోళన కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తమ అభిప్రాయం తెలియజేస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జేఏసీలో ఉన్న 104 సంఘాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇప్పటివరకు నాయకులు వివరించిన 12వ పిఆర్సి లో మధ్యంతర భృతి 30% చెల్లింపు, పెండింగ్ లో ఉన్న రెండు డీఏల సొమ్ములు, సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ లను 90శాతం నగదు రూపంలో చెల్లించడం, పిఎఫ్, ఏపీ జి ఎల్ ఐ రుణాలు, క్లైములు, 11వ పిఆర్సి లో చెల్లించాల్సిన సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటుగా 1-9-2004 ముందు నోటిఫై అయిన తర్వాత నియామక ఉత్తర్వులు పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అన్ని నెట్వర్క్ హాస్పిటల్స్ లో ఇహెచ్ఎస్ కార్డుల ద్వారా నగదు రహిత వైద్యం అందించాలన్న ఉద్యోగుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. ఉపాధ్యాయులకు అప్రెంటిస్ విధానాన్ని అమలు చేసేలా విడుదలైన జీవో 117 ను రద్దు చేయటం, కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, ఎన్.ఎం.ఆర్, రోజువారి జీతం, పార్ట్ టైం, ఫుల్ టైం విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించటం, ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్లకు ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేయటం, గురుకులాలు, సొసైటీ, పబ్లిక్ సెక్టార్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపు వంటి సమస్యలపై ప్రభుత్వం శ్రద్ధ చూపించి పరిష్కరించకపోతే ఉద్యమ ఉధృతి చవిచూడక తప్పదన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ %ూ%.విద్యాసాగర్ ఎన్టీఆర్ జిల్లా జేఏసీ కార్యదర్శి ఎండి ఇక్బాల్, రాష్ట్ర జెఏసి నాయకులు హరినాథ్ బాబు, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు రవీంద్రబాబు, ఎస్ టి యు నాయకులు కిషోర్, శ్రీనివాసరావు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘ నాయకులు సాంబశివరావు, సోమయాజులు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సాయిరాం, విజయవాడ నగర శాఖ నాయకులు శ్రీరామ్, సంపత్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాయకులు దాలినాయుడు జి. నారాయణరావు, విష్ణువర్ధన్ రావు తదితరులతో సహా పి. రమేష్, సతీష్ కుమార్, బీవీ రమణ, రాజబాబు, నజీర్, సిహెచ్ ప్రసాద్, మధుసూదన్ తదితరులతో సహా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసు శాఖ అనుమతించకపోవడం వల్ల మరింత మంది నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధపడినప్పటికీ వ్యవస్థల పట్ల గౌరవంతో నాయకులు వారిని రాకుండా ఆపినట్లు కొందరు వక్తలు వివరించారు.

## శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 సిరీస్ ప్రీ-బుకింగ్ ప్రారంభం




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, గెలాక్సీ బుక్ 4 సిరీస్ కోసం ప్రీ-బుకింగ్ను ప్రారంభించింది. ఇది గెలాక్సీ బుక్ 4 ప్రో 360, గెలాక్సీ బుక్ 4 ప్రో, గెలాక్సీ బుక్ 4 360తో అత్యంత తెలివైన పిసి శ్రేణిగా నిలుస్తుంది. గెలాక్సీ బుక్ 4 సిరీస్ నూతన ఇంటెలిజెంట్ ప్రాసెసర్, మరింత స్పష్టమైన, ఇంటరాక్టివ్ డిస్ప్లే, బలమైన సెక్యూరిటీ సిస్టమ్తో వస్తుంది. అత్యుత్తమ ఉత్పాదకత, చలనశీలత, కనెక్టివిటీని అందించే ఏఐ పీసీల యొక్క నూతన శకాన్ని ప్రారంభించింది. ఈ మెరుగుదలలు పరికరాన్ని మెరుగుపరచడమే కాకుండా, మొత్తం శాంసంగ్ గెలాక్సీ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి.

## షార్ట్ సర్క్యూట్తో ఇల్లు కాలిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయం



**నందివాడ, మేజర్ న్యూస్:** మండలంలోని పోలుకొండ గ్రామంలో సోమవారం ఉదయం 11 గంటల సమయంలో కొప్పురావూరి సురేష్ అనే వ్యక్తి పూరిల్లు షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్నా నందివాడ మండలం ఆర్యవైశ్య సంఘం తాడిపత్రి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కొప్పురావూరి సురేష్ కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆతుకూరి నెహ్రూ, సూరే కృష్ణమూర్తి, చిట్టూరి గణేష్, ంపాబోలు సూర్యనారాయణ, ఫణి తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష పేదల పాలిట వరం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరంగా మారిందని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్కుమార్ అన్నారు. జగనన్న సురక్ష కార్యాక్రమం 2 వ విడుత సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఇంటింట సర్వే నిర్వహించి రోగులను గుర్తించి వారికి అవసరం అయిన పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా నెల రోజులకు సరిపడ అందచేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి 143 రకాల మందులను పేద ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్రెడ్డికే దక్కిందన్నారు. ఈ సందర్భంగా బాధితులకు ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల వైస్ ఎం.పి.పి పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉపసర్పంచ్ మండల వెంకటేశ్వరరావు, ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, ఇ.ఒ.పి.ఆర్.డి పి శైలజా కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసీటీఈతో సర్వీస్నౌ భాగస్వామ్యం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ డిజిటల్ వర్క్ఫ్లో కంపెనీ సర్వీస్నౌ, తమ సర్వీస్నౌ ప్లాట్ఫారమ్ పై మొదటి సంవత్సరంలో 10 వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది. ఈ ఎంఓయూ మూడు సంవత్సరాల్లో 25 వేల మంది విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేసుకున్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో మొదటి అడుగు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలను అందిస్తూనే, ప్రపంచ, కేంద్రీకృత అభ్యాసాన్ని విద్యార్థులకు ఈ భాగస్వామ్యం అందిస్తుంది. ఈ ఎంఓయూ నౌ లెర్నింగ్ ప్లాట్ఫారమ్లో సర్వీస్నౌ అడ్మినిస్ట్రేటర్, డెవలపర్ కోర్సులను అందుబాటులోకి తీసుకురావటం ద్వారా నిరంతర విద్యా మార్గాన్ని సృష్టిస్తుంది.



## అల్పాహార విందులో జనసైనికులు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ జనసైన అసెంబ్లీ టికెట్‌ను ఆశీస్తున్న నాయకులు, సేవాతత్పరులు, జనసేన నాయకులు విక్కుర్తి శ్రీనివాస్ ఆహ్వానం మేరకు హైదరాబాదులో స్థిరపడిన అవనిగడ్డ నియోజకవర్గ జనసైనికులు, క్రీయాశీలక సభ్యులు మంగళవారం అల్పాహార విందులో పాల్గొన్నారు. జనసైనికులు చర్చ వేదికలో నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపుకు తోడ్పాటు అందించే విషయాలపై సలహాలు, సూచనలు విక్కుర్తి స్వీకరించారు. జనసేన నాయకులు, సభ్యులు, తమ సూచనలు, సలహాలు ఇస్తూ సంపూర్ణ మద్దతు తెలుపుతూ పార్టీకి ఎప్పుడూ అండగా ఉంటామని తెలియచేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన జనసైనికులు బడె విశ్వేశ్వరరావు, కుంపట్ల రాంబాబు, మట్టా శ్రీనివాస్, కె వెంకట శ్రీదర్, వి సురేష్, లీలా మనోహర్, బొండాడ, కడవకొల్లు వరప్రసాద్, బొప్పన మోహన్, సింహాద్రి రాధాకృష్ణ, నూకల సుధాకర్, పాండురంగారావు, ఆడబాల లక్ష్మణ్‌తో పాటు పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జీవితాల్లో వెలుతురు నింపే దీపమే స్పందన



**గన్నవరం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల జీవితాల్లో వెలుతురు నింపే దీపమే స్పందన మానసిక వికాస కేంద్రమని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. హైదరాబాద్ కి చెందిన మెదా వెంకట రాజేష్, సుదా దంపతుల కుమారుడు వెంకట సాయి యూవన్ జన్మదినోత్సవం మంగళవారం స్పందనలో జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ చిన్నవయసులోనే సామాజిక స్ఫూర్తి నేర్పాలని అప్పుడే మెరుగైన సమాజం ఏర్పాటు వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. వెంకట సాయి యూవన్ ఉన్నతమైన స్దానంలోకి వచ్చి సేవాకార్యక్రమాలు చెయ్యాలని వెంకట్ ఆకాంక్షించారు. యూవన్ తల్లిదండ్రులకు, నరేష్ కి చైర్మన్ వెంకట్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్పందన బాలలకు స్వీట్లు పండ్లు పుస్తకాలు పంపిణీ చూసారు. స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

## పక్షవాత బాధితునికి శ్యామ్ కిషోర్ సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పక్షవాత బాధితునికి శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కన్వినర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు తన వంతు సాయంగా ఆర్ధిక సాయం చేసి ముందు వరుసలో ఉన్నారు. అవనిగడ్డ 1 వ వార్డుకు చెందిన పానుగోతు నరసింహారావు(చిన్న) రోడ్డు ప్రక్కన బండిపై హోటల్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్న తరుణంలో ఇటివల కొద్ది రోజుల క్రితం నరసింహారావుకు పక్షవాతం రావడంతో ఆర్ధికంగా వెనుకబడిన కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటుంది. ఈ విషయాన్ని శ్యామ్ కిషోర్ నాయుడు దృష్టికి కొంత మంది తీసుకువెళ్ళగా మంగళవారం తన వంతు సాయంగా నరసింహారావును పరామర్శించి ధైర్యం చెప్పి 7 వే రూపాయల నగదును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాబు, మాజీ పంచాయితీ వార్డు సభ్యులు, ఎస్.టి నాయకులు, మోగావత్తు గోపి, సోసైటీ సభ్యులు తోట శ్యామ్ కృష్ణ, మోపిదేవి కోటేశ్వరరావు, సాయి ఫణీంద్రలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేడే అంతర్జాతీయ భాషా దినోత్సవం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 21వ తేది బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు గాంధీక్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గోని నిర్వహిస్తున్నట్లు దివిసీమ సాహితి సమితి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. కావున మాతృభాషాభిమానులు, గాంధీక్షేత్రం కమిటీ సభ్యులు, దివిసీమ సాహిత సమితి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

# బాల్యవివాహాలు నిషేధానికి ప్రభుత్వం కృషి





- ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం ప్రోత్సాహకం
- వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా నిధులు జమ చేసిన సీఎం జగన్
- 303 మంది నూతన వధూవరులకు నిధులు విడుదల

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** చదువు మీద ఆసక్తిని పెంపొందించటం, బాల్య వివాహాలు నిర్మూలించటం లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం ద్వారా పేదకుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు ఆర్ధిక సహాయం అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదవ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా నిధులను వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్ లో విడుదల చేశారు. అక్టోబరు - డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 10,132 జంటలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా క్రింద రూ.78.53 కోట్ల ఆర్ధిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. వీడియోకాన్ఫరెన్స్ లో గుంటూరు కలెక్టరేట్ వీసీ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగమనోహర నాయుడు, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్ పర్సన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సహాయకార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల కార్పోరేషన్ చైర్ పర్సన్ కోలా భవానీ మణికంఠ తో కలసి పాల్గొన్నారు. జిల్లాలో ఐదవ విడతలో వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం కు అర్హత పొందిన 303 మంది నూతన వధువరుల జంటలకు మంజూరు చేసిన రూ.2,75,40,000 మెగా నమూన చెక్కును లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విభిన్న ప్రతిభావంతుల వధువులకు, రిజిస్టర్ చేసుకొన్న బిల్డింగ్, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ఐదవ విడత వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేయటం జరిగిందన్నారు. జిల్లాలో ఐదవ విడతలో ఈ పథకంకు అర్హత పొందిన 303 నూతన వదువరుల జంటలకు రూ. 2,75 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం మొదటి విడతను 09.02.2023న ప్రారంభించటం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 1297 జంటలకు రూ. 11.65 కోట్లు లబ్ధి అందించటం జరిగిందన్నారు. ఈ పథకం లబ్ది పొందాలంటే వధువరులు ఇద్దరు కనీసం పదవ తరగతి పాసై ఉండాలని, వధువుకు 18 సంవత్సరాలు, వరుడుకు 21 సంవత్సరాలు నిండి ఉండాలని నిబంధన విధించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరిని విద్యావంతులుగా తీర్చుడానికి విద్యారంగంలో అమలు చేస్తున్న విప్లవాత్మకమైన సంస్కరణలో భాగంగా ఈ పథకంను వినియోగించుకోవటం జరుగుతుందన్నారు. అదే విధంగా నిర్దేశిత వయస్సును నిర్ణయించటం ద్వారా బాల్య వివాహాలు నిర్మూలించటం సాధ్యం అవుతుందని, చిన్న వయస్సులోనే వివాహాలు జరిగి ఆడపిల్లలు అనారోగ్యానికి గురి కాకుండా ఉంటారన్నారు. పేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకం ద్వారా రూ.1,00,000 ఆర్ధిక సహాయం అందిస్తున్నందుకు జిల్లాలోని లబ్ధిదారులందరి తరపున దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాలతో పాటు అన్ని సంక్షేమ పథకాలను అర్హత ప్రతి కల్గిన ఒక్కరికి అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్సార్ క్రాంతి పథకం ప్రాజెక్టు డైరక్టర్ హరిహరనాధ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసుధనరావు, ఎన్ఆర్ఈడీసీఏపీ డైరక్టర్ కొత్త చిన్నపరెడ్డి, నూతన వధువరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా చెక్కులు



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక 22వ డివిజన్ కృష్ణలంక పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో వివిధ కారణాలతో మరణించిన మృతుల కుటుంబ సభ్యులకు మంగళవారం వైఎ స్సార్ బీమా చెక్కులను స్థానిక కార్పొరేటర్ తాటిపర్తి కొండా రెడ్డి అందజేశారు. 22వడివిజన్ 110-సచివాలయ పరిధిలో 5గురు, 111లో ఒక్కరు,112లో ఇద్దరు మరణించారు. మరణించిన వారు 1.చీమకుర్తి ఖాశీం, 2.కాజా సత్యనారా యణ, 3.గుమ్మా శ్రీను, 4.బాలబొమ్మ గణేష్, 5.ముస్తూరు తిరుప తయ్య, 6. చిటమట దుర్గారావు , 7. కోటా సావిత్రి , 8.చింతల పూడి శివారెడ్డి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా చెక్కులను కార్పొరేటర్ తాటిపర్తి కొండా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీవో జె.సునీత, 22వ డివిజన్ వెల్ఫేర్ సెక్రటరీలు, ఇతర సచివాలయ కార్యదర్సులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు సేవారత్న - సేవా మిత్ర అవార్డులు





**నందిగామ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల డా"బాబు జగజ్జీవన్ రామ్ భవన్ లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం లో పాల్గొని ఉత్తమ అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు సేవారత్న - సేవ మిత్ర పురస్కారాలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వారథులు వాలంటీర్లే నని.. వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి దార్శనికతతో ఏర్పాటు చేసిన గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా గొప్ప ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. కుల, మత, రాజకీయాల అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల ఫలాలను వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్నా యన్నారు. ప్రతి వాలంటీర్ తన పరిధిలోని 50 లేదా 100 కుటుంబాలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ నిస్వార్ధంగా సేవలందిస్తున్నారని చెప్పారు. వీరి సేవలకు గుర్తింపుగా సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర, పురస్కారాలను రాష్ట్ర ప్రభు త్వం ఏటా ప్రదానం చేస్తుందని వివరించారు. కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత బాగా పనిచేసే ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వాలంటీర్ల ద్వారా ప్రజలకు లభిస్తున్న సేవ లను చూసి చంద్రబాబుతో పాటు టిడిపి నాయకులు వాలంటీర్ వ్యవస్థను విమర్శించడంపై మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్న 14 సంవత్సరాల కాలంలో ఈ వి ధమైన సంక్షేమ పథకాలు ఒకటైన అమలు చేశారా అని ప్రశ్నించారు. రా ష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది 2,33,719 మంది వాలంటీర్లకు రూ.243.34 కోట్ల నగదు పురస్కారాలను అందిస్తున్నట్లు చెప్పారు. వాలం టీర్ సంతోషి పాటు మరి కొంతమంది వాలంటీర్లను సత్కరించారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే మాదిగ జాతి అభివృద్ధి - ఎమ్మెల్యే శ్రీదేవి



తుళ్లూరు మేజర్ న్యూస్ : నవ్యాంధ్ర నిర్మాత విజనరి ఉన్న నేత చంద్రబాబు నాయుడు తోనే మాదిగ జాతి అభివృద్ధి బాట పడుతుందని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పేర్కొన్నారు . చంద్రబాబు మాట మాదిగల బాట అనే గోడ ప్రతిని మంగళవారం డాక్టర్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాలను నిత్యం మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వస్తే దళిత జాతి తీవ్రంగా నష్టపోతుందని బానిసత్వపు విధానానికి ఆజ్యం పోసిన వాళ్లమవుతామని అన్నారు గత ఐదు ఏళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాలకు దళిత జాతికి చెందిన ఎంతో మందిపై దాడులు చేయడమే కాకుండా మట్టు పెట్టిన సంఘటనలను రాష్ట్ర ప్రజలకు గమనించాలన్నారు నిరంతరం దళిత వర్గాలపై వైసిపి అధినాయకత్వం దాడులు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు మాస్కు అడిగిన డాక్టర్ సుధాకర్ ని మానసికంగా వేధించి ఆయన మరణానికి కారణమైన విషయాన్ని రాష్ట్ర ప్రజలు ఆలోచించాలన్నారు దళిత జాతి చెందిన వారు జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన వారిపై దాడి చేయడమే పనిగా పెట్టుకుని వారిని మానసికంగా హింసిస్తున్నారు అని శ్రీదేవి ఆరోపించారు ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు నొక్కే విధంగా ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు మాదిగ జాతి ఉన్నతికి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారన్న విషయాన్ని తెలియజేస్తున్నానని శ్రీదేవి తెలిపారు మాదిగ జాతి చంద్రబాబు వెంట ఉందని ఎమ్మెల్యే శ్రీ దేవి స్పష్టం చేశారు రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టిడిపి జనసేన కూటమికి పట్టం కట్టబోతున్నారని జోష్యం చెప్పారు దళిత నాయకత్వంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చాలా చిన్న చూపు ఉందని చంద్రబాబు నాయుడుకి జగన్కు పరిపాలన విధానంలో పొంతనలేదని రానున్న ఎన్నికలలో ప్రజలు మేధావులు విద్యావంతులు చంద్రబాబు వెంట నడుస్తున్నారన్న విషయాన్ని తేటతెల్లమైందని శ్రీదేవి అన్నారు ఎంతోమంది జగన్మోహన్ రెడ్డి అరాచకాన్ని సహించలేక బానిసత్వపు సంకెళ్లను తెంచుకొని బయటకు వస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని అన్నారు భవిష్యత్తు ఆంధ్ర ప్రదేశ్ కోసం చంద్రబాబు నాయుడు విరామం లేని పోరాటం చేస్తున్నాడని ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ నారా లోకేష్ లు యువతను ఉత్తేజపరిచే విధంగా నిత్యం ప్రజల్లో ఉండి వారిని కార్యోన్ముఖులు చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర అధ్యక్షులు బోయిలపల్లి ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరిగుంట్ల రమేష్ నూతన కమిటీ అధ్యక్షుడు బోడిపాటి బాజీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఏసుపోగు ఆనంద్ టౌన్ ప్రెసిడెంట్ జాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా బహిరంగ వేలం పాటలు



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెదకాకానిలు వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు ఆలయ ప్రాంగణంలో శీతల పానీయాలు విక్రయించుకొనుటకు ఆలయానికి లైటింగ్ కొరకు నిర్వహించిన బహిరంగ వేలం పాటలు ప్రశాంతంగా జరిగినట్లు ఆలయ ఉప కమిషనర్ దాసర శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు మిగిలిన హక్కుల కొరకు నిర్వహించవలసిన వేలం పాటలు త్వరలో తేదీలు నిర్ణయిస్తామని తెలియజేశారు బహిరంగ వేలం పాటల నందు ఆలయ చైర్మన్ అమ్మిశెట్టి శంకర్రావు ఆలయ పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ వాలంటీర్ల ఎంపిక పూర్తి



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ వాలంటీర్ల నియామకం ఎంపిక మంగళవారం జరిగింది. ఏళ్ల తరబడి పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసేందుకు లోక్ అదాలత్ లను ఏర్పాటు చేయడం ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందడంతో పాటు సమయం వృధా కాకుండా చర్యలకు సిద్ధం అయింది న్యాయ సేవాధికార సంస్థ. దీంట్లో భాగంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛందంగా పనిచేసేందుకు ముందుకు వచ్చిన వారిని వాలంటీర్లుగా నియమించి కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టింది. పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ వాలంటీర్లుగా ఏడుగురు దరఖాస్తులు చేసుకోగా వారిలో ఐదుగురిని వాలంటీర్లుగా నియమించింది. వాలంటీర్లుగా దరఖాస్తు చేసుకున్న వారిలో మహమ్మద్ జిలాని షేక్ ముజీర్ రమేష్ ఎస్ రాజు తాజ్ మహమూద్ బేగ్ లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పార్థసారథి, సెక్రటరీ లీలావతి ను వర్చువల్ గా మంగళవారం ఎంపికచేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా లీలావతి మాట్లాడుతూ ఎంపికైన వారు స్వచ్ఛందంగా న్యాయ సేవాధికార సంస్థ తరఫున వాలంటీర్లుగా పనిచేయాల్సి వస్తుందన్నారు . కేసుల పరిష్కారంలో కక్షిదారులు ఎటువంటి వ్యయ ప్రయాసలకు లోను కాకుండా మండల న్యాయ సేవాధికార సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో తమ వంతు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ టైపిస్టు వెంకట సాయి కుమార్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాయపూడి లో ఇసుక లారీలు అడ్డుకున్న టీడీపీ శ్రేణులు

తుళ్లూరు మేజర్ న్యూస్ : నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేకుండా కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాలు ఎలా కొనసాగిస్తున్నా రంటూ గుంటూరు పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ ఫైర్ అయ్యారు మంగళవారం రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం బోరుపాలెం ఇసుక రేవు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను తెనాలి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక నేతలు కలిసి అడ్డుకున్నారు గత టీడీపీ ప్రభుత్వం హయాంలో తుళ్ళూరు మండలం లోని ఇసుక రీచ్ లుఅన్నీబ్లాక్ లిస్ట్ లో పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు గత ప్రభుత్వం హయాంలోనే కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని అన్ని రీచ్లు మూసి వేసిన విషయాన్ని అధికారులకు తెలియదా అన్నారు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు



లేకుండా ఎలా ఇసుక రవాణా చేస్తారని దీన్ని చూస్తూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవటం దురదృష్టకరమని శ్రావణ్ కుమార్ ఆరోపించారు దీనిపై సీఐ సుభాని తో శ్రావణ్ కుమార్ చర్చలు జరిపారు జిసికేసి సంస్థ పేరుతో గత కొద్దికాలంగా ఈ ప్రాంతం నుండి వేలాది లారీల తో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక టిడిపి నేతలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించకపో వడంతో స్వయంగా సంఘటన స్థలానికి వచ్చి ప్రభుత్వ ధనాన్ని దోచుకునే సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండాఎన్ జీటి అనుమతులు వచ్చాకే.ఇసుక తవ్వకాలకు కొనసాగించే విధంగా అనుమతులు ఇవ్వాలని శ్రావణ్ కుమార్ సీఐ సుభాని ని కోరారు ఇసుక దందా కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట సుబ్బారావు మైనేని గిరిజ చిలకా బసవయ్య మండలంలోని తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీదేవి ని కలిసిన పర్చూరు నియోజకవర్గ టిడిపి నేతలు



తుళ్లూరు మెజర్ న్యూస్ : తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ని పర్చూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు డాక్టర్ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గం సీటును ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానికంగా టిడిపి నేతలు ఆమెను కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటిస్తున్నారు ఈ మేరకు మంగళవారం పర్చూరు బాపట్ల నియోజకవర్గం సంబంధించి పలువురు తెలుగుదేశం పార్టీ చెందిన నేతలు ఆమెను కలిశారు మారుతున్న సమీకరణలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఉండవల్లి శ్రీదేవికి బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా కేటాయించి అవకాశం లేకపోలేదని స్థానిక టిడిపి నేతలు అంటున్నట్లు సమాచారం మంగళవారం నాడు ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ విద్యావం తురాలుగా వైద్య వృత్తిలో ప్రముఖురాలిగా ఉంటు తాడికొండ ఎమ్మెల్యే గా గెలిచి స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేశానని తప్పకుండా అధినాయకత్వం సీటు కేటాయించే అవకాశం ఉందని ఆమె అన్నారు పర్చూరు మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ రామకృష్ణ బీసీ నేతలు బ్రహ్మం వెంకట స్వామి లక్కీ పోగు తదితరులు ఆమెను కలిసిన వారిలో ఉన్నారు

# విజయ సాయి రెడ్డి ని కలిసిన రాజధాని ప్రాంత వైసిపి నేతలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వైసిపి నేతలు మంగళవారం వైసీపీ సీనియర్ నాయకులు విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని భూమిలేని నిరుపేద కుటుంబాలకు అందించే అమరావతి పెన్షన్ను రెండున్నర వేల నుంచి 5000 రూపాయలకు పెంచడంపై కృతజ్ఞతలు తెలియజేశారు నిరుపేద కుటుంబాలు బడుగు బలహీన వర్గాలకు ఇది ఎంతో సహాయపడుతుందని ఈ పరిణామాన్ని రాజధాని ప్రాంత వాసి గర్విస్తున్నామని అన్నారు తుళ్లూరు మండలం వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొర్రా వెంకట శివారెడ్డి తాడికొండ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు శృంగారపాటిసందీప్ టి రమణ రెడ్డి తదితరులు ఉన్నారు

# విలేఖరి పై దాడిని ఖండిస్తూ నిరసన



తాడికొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలోని అమరావతి రాజధాని దీక్ష శిబిరం వద్ద అనంతపురం జిల్లాలో విలేఖరి పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో రాక్షస పరిపాలన జరుగుతుందని ఈ విధంగా విలేకరులపై దాడులు చేసి ప్రజాస్వామ్యంలో విలువలు లేకుండా పరిపాలన చేస్తున్నారని పేర్కొన్నారు ఈ విధంగా దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసి మరోసారి అధికారం చేపట్టవచ్చని భ్రమలో బతుకుతున్నారని ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నూతక్కియోహాన్ ,చొప్పర యాకోబు ,మూల అంజిరెడ్డి, కంచర్ల సుబ్బారావు ,మట్టుపల్లి తరుణ్, షేక్ రఫీ ,రెడ్డి వెంకట్రావు, చింతలలంక నాంచారయ్య ,హుస్సేన్ ,దనేకుల హరిబాబు ,కందుల రామారావు ,ధనేకుల నాగేశ్వరరావు ,నీరుకొండ పెద్దబ్బాయి ,జొన్నలగడ్డ చిన్న, ముప్వ రవి ,కంతేటి అంజయ్య ,పెద్ది తిరుపతిరావు ,ఎర్ర నరసింహారావు ,వెల్లంకి కృష్ణమోహన్, మహిళలు రైతులు పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యంపై కేసు నమోదు



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని మండల పరిధిలోని సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్న షేక్ రంజాన్ బి అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పెదకాకాని పోలీసులు తెలిపారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుందరయ్య కాలనీలో నివాసం ఉంటున్న షేక్ సన్నిత మూడవ సంతానమైన రంజాన్ బి కి మతిస్థిమితం సరిగా ఉండదని ఈనెల 19వ తేదీన ఇంటి వద్ద నుండి కనిపించకుండా పోయిందని రంజాన్ బీ తల్లి సన్నిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని పోలీసులు తెలిపారు.

## పుష్కరబ్రహ్మ కలశాభిషేకం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక చౌడవరం శ్రీ గణపతి సచ్చిదానందస్వామీజి ఆశ్రమంలో భీష్మఏకాదశిని పురస్కరించుకొని మంగళవారం దత్తపీఠ ఉత్తరాధికారి దత్త విజయానంద తీర్థ స్వామీజి ఆధ్వర్యంలో భీష్మఏకాదశిని పురస్కరించుకొని పుష్కరబ్రహ్మ కలశాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ విజయగణపతి స్వామి శ్రీ అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు, శ్రీ సిందూర కార్యసిద్ధి ఆంజనేయ స్వామి వార్లకు విశేష అభిషేకాలు, అర్చనలు అలంకరణ జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.

## అలరించిన భక్తి రంజని

గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక నల్లచెరువు శ్రీ కోదండరామాలయ ప్రాంగణంలో భీష్మఏకాదశిని పురస్కరించుకొని స్వరరాగసుధ వారిచే మంగళవారం జరిగిన భక్తి రంజని ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయనీగాయకులు కె.వి. శాయిబాబా శర్మ, కృష్ణకుమారి, రాజ్యలక్ష్మి తమ గాత్రధారణలో పలు భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై ఈశ్వర్, డోలక్‌పై రామారావు వాయిద్య సహకారాన్ని అందించారు.

## వాలేటిర్లకు వందనం కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేత



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మున్సిపల్ కార్యాలయము , మండల పరిషత్ కార్యాలయాలలో మంగళవారం వాలంటీర్లకు వందనం నిర్వహించడం జరిగింది . కార్యక్రమంలో కార్యక్రమంలో నాయకులు కిలారి వెంకట రోశయ్య పాల్గొని వాలంటీర్స్ చేసిన పనిని గుర్తించి వారి వలన సచివాలయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తున్న తీరును బట్టి వారికి సర్టిఫికెట్స్ అందజేసి వారిని ఎంతగానో అభినందించి దుశాలువా తో ప్రతి ఒక్కరిని సన్మానించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% వాలంటీర్ వ్యవస్థ కు ఎంతో ప్రాముఖ్యత కలుగజేసి ప్రాధాన్యత చేకూర్చినది అలాంటి వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగాఇంకా మంచి పనులు అందిచాలని ఆయన కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు మూడంచెల పాలన వ్యవస్థలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సచివాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేశవ్యాప్తంగా అందరి మన్ననలు పొందుతున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వాలంటీర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తా - ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి,మేజర్ న్యూస్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలుపుకు తన వంతు కృషి చేస్తానని,బీసీ అభ్యర్థి చేతిలో నారా లోకేష్ ఓటమి ఖాయమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) పేర్కొన్నారు.గత రెండు నెలల క్రితం వైఎస్ఆర్ సీపీ కి రాజీనామా చేసిన ఎమ్మెల్యే ఆర్కే సోమవారం తిరిగి ఆ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ...రాష్ట్రంలో పేదవాళ్ల జీవితాలు సంతోషంగా ఉండాలని... పేదవాడు గొప్పవాడు కావాలని..ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన ప్రతి మధ్య తరగతి కుటుంబంలో వెలుగులు నింపడానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న కార్యక్రమాల్లో రెండు నెలల పాటు వైదొలిగిన పరిస్థితి నుంచి తిరిగి జగనన్న బాటలో నడవాలని వైఎస్ఆర్ సీపీ లోకి రావడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో నడుస్తున్న ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరో 20-30సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా నిలబడగలిగితే పేదల జీవితాలు ఉన్నతస్థితికి చేరుకుంటాయని, ప్రజలందరూ జగనన్నకు అండగా నిలబడాలన్నారు.వై నాట్ 175లో తాను కూడా భాగస్వామ్యుడిని కావాలని, అదే విధంగా 25 పార్లమెంట్ స్థానాలకు గానూ 25పార్లమెంట్ స్థానాలను వైఎస్ఆర్ సీపీ తిరిగి కైవసం చేసుకునేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.2014 నుంచి 2024 వరకూ రెండు పర్యాయాలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించినందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మంగళగిరిలో రానున్న ఎన్నికల్లో ఏ అభ్యర్థిని ఇచ్చినా...ఆ అభ్యర్థి విజయానికి పూర్తి స్థాయిలో కృషి చేసి మంగళగిరి నియోజకవర్గంలో మూడవ సారి వైఎస్ఆర్ సీపీకి విజయాన్ని అందిస్తామన్నారు. 2009లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పై ప్రతిపక్షాలు అన్నీ ఏకమైనా ఆయనకు ప్రజలు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలకు చెందిన మధ్య తరగతి ప్రజలకు ఎవరూ అండగా నిలబడకూడదని, వారిని రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదగకూడదని ప్రతి పక్షాలు చేస్తున్న ప్రయత్నాలను తిరిగి ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు చేపట్టిన బలవంతపు భూసేకరణ ను రద్దు చేస్తామన్నారు.మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో అంచనాలు సిద్ధమై ఇప్పటికే పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మిగిలిన అభివృద్ధి పనులను కూడా పూర్తి చేస్తామన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడంలో కెఎల్ యు ముందంజలో ఉంటుంది

మంగళగిరి,మేజర్ న్యూస్:క్రీడలను ప్రోత్సహించడంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ముందుంటుందని క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కే హరి కిషోర్ అన్నారు కే ఎల్ డి యూనివర్సిటీలో జాతీయ స్థాయిలో జరుగుతున్న కోనేరు లక్ష్మయ్య మెమోరియల్ ట్రోఫీ 2024 సందర్భంగా ఆయా క్రీడల్లో విజేతలకు బహుమతులను ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరు లక్ష్మయ్య స్మారక ట్రోఫీ ని గత పదిహేను సంవత్సరాల నుండి ప్రతీ ఏటా జరుపుతున్నామన్నారు.ఈ నెల 19 నుండి 21 వరకు జరుగుతున్న క్రీడల్లో ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, కేరళల వంటి ఐదు రాష్ట్రాల నుండి సుమారు 480 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. అందులో బాగంగా రెండవ రోజయిన మంగళవారం నాడు ఖో ఖో




మహిళల విభాగంలో హైదరాబాద్ కు చెందిన జిఎన్ఐటిఎస్ విద్యా సంస్థ విద్యార్థులు పి.ధరణి జట్టు ప్రథమ స్థానం సాధించగా, విజ్ఞాన్ యూనివర్సిటీ వడ్లమూడి విద్యార్థులు కె.శ్యామ సుఖన్య జట్టు ద్వితీయ స్థానంలో నిలిచారు. బాడ్మింటన్ పురుషుల విభాగంలో కెఎల్ హెచ్ హైదరాబాద్ క్యాంపస్ విద్యార్థి సిహెచ్.వినయ్ ప్రథమ స్థానం సాధించగా కెఎల్ యు వడ్డేశ్వరం గ్రీన్ ఫీల్డ్ క్యాంపస్ విద్యార్థి పూజిత్ రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచాడు. విజేతలకు క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కే హరి కిషోర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ,ప్రో వైస్ ఛాన్స లర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే. సుబ్బా రావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి సిహెచ్. హనుమంతరావు,డీన్ సలహాదా రులు డాక్టర్ హబీబుల్లాఖాన్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్, ఆర్.సుబాకర్ రాజు, వ్యాయామ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వెంటనే పూర్తి చేయాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో పేదలందరికీ ఇళ్ళు పథకం స్థలాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్, ఓటరు ధరఖా స్తుల పరిష్కారం పై ఈఆర్వోలు, మున్సిపల్ కమిష నర్లు, తహశీ ల్దార్లు, ఎంపీడీఓలు, సచివాలయ ఉద్యోగులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గుం టూరు నగరపాలక సంస్థ పరిధిలో స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రి యలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని, వెంటనే వేగవంతంగా జరిగేలా సచివాల య నోడల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ను ఆదేశించారు. తెనాలి, పొన్నూరు మున్సిపాల్టీలలోను వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఇప్పటికీ పెండింగ్ లో ఉన్న స్థలాల హద్దుల మ్యాపింగ్ ను సర్వే, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే పూర్తి చేయాలన్నారు. తప్పుల సవరణకు సంబంధించి వివరాలను నిర్దేశించిన మాడ్యూల్ అప్లోడ్ చేసి వెంటనే సరి చేసి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఫిబ్రవరి 23వ తేదిన ప్రారంభిస్తున్నందున గ్రామీణ ప్రాంతాలలో బుధవారం నాటికి, పట్టణ ప్రాంతాల్లో గురువారం నాటికి రిజిస్ట్రేషన్లు ఖచ్చితంగా పూర్తి చేయాల న్నారు. స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో అలసత్వం వహించే సచివాలయ ఉద్యోగులు, పర్యవేక్షణ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఓటరుకు సంబంధించి అందించిన అన్ని ధరఖాస్తులను సక్రమంగా వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించేలా ఈఆర్వోలు నిరంతం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## భక్తిశ్రద్ధలతో భీష్మఏకాదశి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం భీష్మఏకాదశి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథస్వామి మహాభారతంలోని భీష్ముని ప్రత్యేకతలను, త్యాగశీలతను విశ్లేషణాత్మకంగా వివరించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కోగంటి వేంకటశ్రీరంగనాయకి ప్రసంగిస్తూ భీష్మ పితామహుడు అందించిన విష్ణుసహస్రనామ పారాయణం చేయడం వల్ల ముక్తి లభిస్తుందన్నారు. అనంతరం సామూహిక విష్ణుసహస్రనామపారాయణం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన తాగునీరు అందించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజలకు మెరుగైన త్రాగు నీటిని అందించేందుకు ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. మంగళవారం నగరానికి త్రాగు నీటి సరఫరా జరిగే ప్రధాన కేంద్రమైన తక్కెళ్ళపాడు లోని నగర పాలక సంస్థ హెడ్ వాటర్ వర్క్స్ ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత హెడ్ వాటర్ వర్క్స్ లోని క్లియర్ వాటర్ సంప్, ఫిల్టర్ బెడ్స్,ఏరియేటర్స్,ఆలం ట్యాంక్,క్లారి ఫ్లోక్లేటర్స్,క్లోరిన్ మిక్సింగ్ ప్లాంట్లను పరిశీలించిన మేయర్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ, నగరంలోని బి.ఆర్ స్టేడియం, ఐ.పి.డి కాలనీ, నల్లచెరువు, శ్రీనివాసరావు తోట, తారకరామ నగర్, ఆటో నగర్,ఏటుకూరు రిజర్వాయర్లను యుద్ధప్రాతిపదికన బుధవారం సాయంత్రానికి క్లీనింగ్ ప్రక్రియ పూర్తి చేయుటకు రిజర్వాయర్ల వారీగా ఎ.ఈ లకి బాధ్యతలు కేటాయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ లో కృష్ణా నది నుండి వస్తున్న నీటిని నిర్దేశిత విధానంలో శుభ్రం చేసేప్రక్రియను ఈ.ఈ నేరుగా ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని, ఆలం, క్లోరిన్ అవసరానికి తగిన విధంగా స్టాక్ మెయింటెన్ చేయాలన్నారు. నగరంలో త్రాగు నీటి సరఫరా పై ఎక్కడా పిర్యాదు రాకుడదని, పిర్యాదు వస్తే సంబంధిత ఎ.ఈ తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో క్లోరిన్ శాంపిల్స్ అనంతరమే ప్రజలకు సరఫరా జరగాలని, టైలేండ్ పాయింట్ లలో కూడా ఏమినిటి సెక్రెటరీలు పరిశీలించాలన్నారు. రిజర్వాయర్లవారీగా అందే పిర్యాదులు వాటి పరిష్కారానికి ప్రత్యేక రిజిస్టర్ మెయింటెన్ చేయాలన్నారు. రిజర్వాయర్లవారీగా పైప్ లైన్ల పై లీకులు వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అత్యవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సదరు కార్యక్రమంలో యస్.ఈ సుందర్రామి రెడ్డి,ఈ.ఈ లు శ్రీనివాస్, కొండా రెడ్డి, డి.ఈ.ఈ హనీఫ్, ఎ.ఈ బాబర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల శంఖారావం పూరించాలి



తెనాలి,మేజర్ న్యూస్:దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించడానికి ప్రతి ఒక్కరూ సన్నద్ధులు కావాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పిలుపిచ్చారు.మంగళవారం స్థానిక నందులపేట లో 38వ వార్డు టీడీపీ నేతలు,కార్యకర్తలు, అభిమానుల ఆత్మీయ సమావేశంనకు ఆలపాటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం జగన్ రెడ్డి ఈ ఐదేళ్లలో ప్రజలకు చేసింది శూన్యమని తను,తన మంత్రి వర్గం మాత్రం దోచుకుంది చాంతాడంత అని దుయ్యబట్టారు.జగన్ తన పిచ్చి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం చేసి పేద బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేసి మళ్ళీ సిద్ధం అంటున్నాడని నువ్వు దేనికి సిద్ధమని ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు.పూర్తి మద్యపానం చేశాకే మళ్ళీ ఓట్లు అడుగుతానని నాడు ప్రతిపక్షంలో చెప్పి నేడు మళ్ళీ మద్యపానం పూర్తిగా అందుబాటులోకి తేవడానికి సిద్ధమా నాడు యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లాలంటేనే భయపడే స్థితి నుండి నేడు పూర్తిగా గంజాయికి యువతను బానిసలు చేయడానికి సిద్ధమా అంటూ ప్రశ్నించారు.మన భవిష్యత్తును మనమే కాపాడు కావాలని అందుకు ప్రజలు ఆలోచించి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు సంసిద్ధం కావాలని పిలుపిచ్చారు.కార్యక్రమంలో 38వ వార్డు,పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగళగిరిలో వాడి..వేడి రాజకీయం - ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి,మేజర్ న్యూస్: రాజధాని ప్రాంతంలో ముఖ్య నగరం,ముఖ్యమంత్రి నివాసం ఉన్న నియోజకవర్గంలో రోజు రోజుకి రాజీకీయం వాడి..వేడిగా సాగుతుంది. మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లోకేష్ ని ఢీ కొనలేకే తిరిగి ఎమ్మెల్యే ఆర్కే నీ పార్టీలోకి ఆహ్వానించినట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి..ఆ మధ్య వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించి పార్టీకి గుడ్ పై చెప్పిన మంగళగిరి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి రెండు నెలలు గడవక ముందే తిరిగి సొంత గూటికి చేరారు.దీంతో ఇంత సడన్ గా ఆర్కే ఎందుకు మళ్ళీ వైసీపీలోకి వచ్చారు ? ఆర్కే వైసీపీలోకి రావడం వెనుక ఏం జరిగింది ? అనేది ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. వైసీపీపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఆళ్ల రామకృష్ణ రెడ్డి.గత నెలలో షర్మిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు..దీంతో మంగళగిరిలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఫలితంగా ఈసారి వైసీపీ నుంచి మంగళగిరి బరిలో దిగేదెవరు అనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వైసీపీలో మంగళగిరి సీటు కోసం గట్టిగానే పోటీ నడుస్తోంది.మొత్తానికి ఆళ్ల రామకృష్ణారెడ్డి తిరిగి వైసీపీలో చేరడంతో మంగళగిరి కేంద్రంగా రాజకీయాలు వేడెక్కాయి. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తిరిగి సొంత గూటికి చేరారు.ఇవేళ ఆర్కే తన అన్న, వైసీపీ రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మంగళగిరి వైసీపీ ఇన్ చార్జి గంజి చిరంజీవితో కలిసి మంగళవారం తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకుని సీఎం జగన్ తో భేటీ



అయ్యారు.జగన్ సమక్షంలో పార్టీలో చేరారు..గత డిసెంబర్ లో వైసీపీకి,ఎమ్మెల్యే పదవికి ఆర్కే రాజీనామా చేశారు.ఆ తర్వాత ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో ఆ పార్టీలో చేరారు. అయినా ఆర్కే రాజీనామాపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోలేదు.మంగళగిరి పార్టీ ఇన్ చార్జిగా గంజి చిరంజీవిని నియమించడంతో ఆర్కే మనస్థాపానికి గురై రాజీనామా చేశారు.ఆర్కే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తే ఓట్ల చీలిక ప్రభావంతో టీడీపీ అభ్యర్థి నారా లోకేష్ కు లాభం చేకూరుతుందని భావించిన వైసీపీ అధిష్టానం..ఆర్కేను మళ్లీ పార్టీలోకి తీసుకునేందుకు ఆయన సోదరుడు,వైసీపీ రాజ్యసభ్య సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని రంగంలోకి దింపింది.దీంతో ఆయన సోదరుడితో మంతనాలు జరిపారు. అయోధ్య రామిరెడ్డి చర్చలతో మెత్తబడిన ఆర్కే ఇవేళ తిరిగి సొంత గూటికి చేరారు. మంగళగిరి అభ్యర్థి గెలుపు బాధ్యతలను ఆర్కే భుజస్కందాలపై పార్టీ పెట్టినట్లుగా ప్రచారం జరుగుతోంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన నెల రోజుల వ్యవధిలోనే ఆర్కే తిరిగి వైసీపీ గూటికి చేరడం విశేషం... మంగళగిరి సీట్ ఎవరికి ఇస్తారు అనేది పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు ప్రజల్లో ఆసక్తి నెలకొంది. మంగళగిరి అభ్యర్థిగా బిసి లకే అని ముందే ప్రకటించిన అధిష్టానం మాట మీద నిలబడుతుందా లేదా అనేది చివరివరకు వేచి చూడాల్సిందే అని రాజీకియ విశ్లేషకులు అభిప్రాయపడుతు న్నారు. ఒక వేళ బిసి కి అయితే అభ్యర్థి ఎవరు అనేది కూడా ఎవరు ఊహించలేక పోతున్నారు.. వైఎస్ జగన్ మంగళగిరి అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎవరిని నియమించినా గెలుపునకు కృషి చేస్తానని ఆర్కే చెప్పారు. కానీ గంజి చిరంజీవి పేరును మాత్రం ఉచ్చరించలేదు.ఆర్కే వెంట చిరంజీవి ఉన్నప్పటికీ అతనికి ఇన్ చార్జిగా అప్పగించినందున ఆయన గెలుపునకు కృషి చేస్తానని అనకపోవడంతో అభ్యర్థి మార్పుపై జరుగుతున్న ఊహాగానాలకు బలం చేకూరుతోంది. గంజి చిరంజీవి సామాజికవర్గానికే చెందిన మాజీ ఎమ్మెల్యే కమలా కూడా టికెట్ రేసులో ఉన్నారు. ఎమ్మెల్సీ హనుమంతరావు కూడా ఆమెకే ఇవ్వాలని కోరుతున్నారని ప్రచారం జరుగుతోంది.ఆర్కే తిరిగి పార్టీలోకి వచ్చారంటే పార్టీలో ఆయన మాట చెల్లుబాటు అయ్యే అవకాశం ఉందని అంటున్నా రు. మంగళగిరి లో బి – ఫారం ఇచ్చే వరకు కూడా ఏమీ చెప్పలేము అనేది మంగళగిరి రాజకీ యం..వేచి చూడాల్సిందే ఏమీ జరుగుతుందో...

# సిపిఎస్ రద్దు చేయాల్సిందే - చాంద్ బాషా



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయము లో సిపిఎస్ ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు ఓపిఎస్ సాధన సమితి ఆధ్వర్యంలో. సోమవారం అరగంట పాటు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి 2019 సార్వత్రిక ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. 2019 లో కొత్తగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జగన్ మోహన్ రెడ్డి మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలు భగవద్గీత, బైబిలు, ఖురాన్ అని చెప్పి నేడు మాట మార్చారన్నారు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినవి ప్రతి డిపార్ట్ మెంట్ కార్యదర్శి దగ్గర ఉండే విధంగా చూస్తాము అని చెప్పారు. అలాగే ఉత్తరాఖండ్, సిక్కిం, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలలో సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ప్రవేశపెట్టారని, ఆయా రాష్ట్రాలు ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా నడుస్తున్నాయి అని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంలో ఆ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని తెలిపారు. దానివల్ల రాష్ట్రానికి ఎటువంటి అదనపు భారం ఉండబోదని జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించకపోతే ఉద్యోగులు ఉద్యమబాటకు సిద్ధంగా ఉన్నారని , ఎటువంటి త్యాగాలు చేయటానికైనా సిద్ధమవుతున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు పునరాలోచన చేసి సిపిఎస్ ను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పద్మావతి సభ్యులు హేమలత, సుమిత్రా దేవి, జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కరీముల్లా షాఖాదరి, నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఓపిఎస్ సాధన సమితి జిల్లా డిప్యూటీ కోఆర్డినేటర్ నాగరాజు, మహేశ్వరి రత్తయ్య ,మురళి, కోటాసాహెబ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి,మేజర్ న్యూస్: నగర పాలక సంస్థ పరిధిలో పెండింగ్ పనులను గుర్తించి వీలైనంత త్వరితగతిన పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అధికారులకు సూచించారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆర్కే నగరపాలక సంస్థ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో ఫ్లెక్సీలు కనిపించడానికి వీలు లేదని, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. గౌతమ బుద్ధా రోడ్డు ఆక్రమణకు గురై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయానికి రూ.50లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో ఆయా సచివాలయాల పరిధిలో తాగునీటి పైపు లైన్ లో నిమిత్తం పగులగొట్టిన సీసీ రోడ్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించి ప్రజల రాకపోకల ఇబ్బందులు తీర్చాలన్నారు. నగరంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానానికి చెందిన పెద కోనేరు (కళ్యాణ పుష్కరిణి) అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించేలా తగు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ విలీన గ్రామాల్లో ఏఏ అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి? మధ్యలో నిలిచిన అభివృద్ధి పనులు ఎన్ని ఉన్నాయనే విషయమై జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. పెండింగ్ పనులను వీలైనంత త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఇటీవల నగరంలోని పాత బస్టాండ్ సెంటర్లో ప్రారంభించిన చేనేత భవనంలో అర్హులైన వారికే దుకాణాలు కేటాయిస్తామన్నారు. మరో కొన్ని రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో నగరంలో తెనాలి రోడ్డు విస్తరణ కు ఇప్పుడు సమయం చాలదని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని గెలిపించిన వెంటనే తెనాలి రోడ్డు విస్తరణ తో పాటు మరెన్నో అభివృద్ధి పనులు చేపడతామన్నారు.

## అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది



పొన్నూరు మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే సాధ్యమని పొన్నూరు ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కిలారి వెంకట రోశయ్య అన్నారు. పొన్నూరులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం పొన్నూరు పట్టణంలోని జీబీసీ రోడ్డు విస్తరణలో గృహాలు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్లపై ఎమ్మెల్యే కిలారి దుయ్యబట్టారు .రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే సాధ్యమని పొన్నూరు ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కిలారి వెంకట రోశయ్య అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం పొన్నూరు పట్టణంలోని జీబీసీ రోడ్డు విస్తరణలో గృహాలు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిలారి వెంకట రోశయ్య మాట్లాడారు. పొన్నూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 1,600 కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులు చేసిందన్నారు. గత 25 సంవత్సరాలుగా పొన్నూరు ఎమ్మెల్యేగా ఉన్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తన సొంత వ్యాపారాలు అభివృద్ధి చేసుకున్నాడే గాని నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. గుంటూరు జిల్లాలో మైనింగ్ డాన్ గా పేరుపొందిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నియోజకవర్గంలో మైనింగ్, నీరు చెట్టు పథకంలో వందల కోట్ల రూపాయలు ప్రజాధనం దోచుకున్నాడని ఆరోపించారు. అటువంటి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే అయిన నన్ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. నియోజవర్గంలో ప్రతిపక్షాలను భయభ్రాంతులను చేసి, అధికారులను లొంగ తీసుకొని పరిపాలన సాగించిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నీతులు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. పొన్నూరు నియోజకవర్గ ప్రజలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను గత ఎన్నికల్లో మట్టి కనిపించారని, రానున్న ఎన్నికల్లో మరోసారి ఘోరంగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జనసైనికులు ,వీర మహిళలతో ఉవ్వెత్తునఎగిసిన ఆరమండ గ్రామం



పొన్నూరు మేజర్ న్యూస్ : జనంలోకి జనసేన కార్యక్రమం 6వ రోజు భాగంగా పొన్నూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతంలో భాగంగా మంగళవారం అరమండ గ్రామంలో గడపగడపకు పండగ వాతావరణం లో జనసేన పార్టీ ఆశయాలను మరియు సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేస్తూ మరోవైపు వైసిపి పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగింది రానున్న రోజుల్లో అధికార%శీ% జనసేన,తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వమని నియోజకవర్గ సమన్వయకర్త వడ్రానం మార్కండేయ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, ఆరమండ గ్రామ అధ్యక్షుడు దుర్గంపూడి శ్రీనివాస్, మండల కార్యదర్శి పసుపులేటి శ్రీనివాస్, నియోజకవర్గం రాధారంగా మిత్ర మండల అధ్యక్షులు యన్నం నాయుడు,మరియు జనసేన నాయకులు, జన సైనికులు ,వీర మహిళలు పాల్గొన్నారు.

## జూపూడి ప్రభాకర్ దళిత ద్రోహి - వేమూరి మైనర్ బాబు



తెనాలి, మేజర్ న్యూస్: మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ ఎస్సీ సెల్ నేతలు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కంచర్ల ఏడుకొండలు మాట్లాడుతూ జూపూడి ప్రభాకర్ ని ఎస్సీలు ఎప్పుడో తోసిపుచ్చారని జగన్ రెడ్డి మన్ననలు కోసం జాతినే కించపరిచే స్థితికి దిగజారాడన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ దళిత జాతికి కళంకం తెచ్చిన జుపూడిని దళితులు అసహ్యించుకుంటున్నారని టీడీపి ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా చేసింది ఆయనేగా అంటూ ఆనాడు బిఆర్ అంబేడ్కర్ విదేశీ విద్య పేరుతో పేద దళిత విద్యార్థులు ఎంత మంది విదేశాలకు వెళ్ళి చదుకున్నారో ఎంత నిధులు ఇచ్చారో తెలిసి దళితులకు ఎన్ని పథకాలు ఇచ్చారో కూడా తెలిసి వాటినన్నిటిని కాలరాసే జగన్ ముఖ్యమంత్రి అయ్యాక తన పేరున మార్చుకుని ఒక్క రూపాయి కూడా దళిత పేద విద్యార్థుల విదేశీ చదువులకు ఇవ్వలేదని అటువంటి దళిత వ్యతిరేకి పేరు బాబాసాహెబ్ అంబేద్కర్ స్థానంలో పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని నిస్సిగ్గుగా భహిరంగంగా చెప్పడం బాబా అంబేద్కర్ ను అవమానించడమే అని తప్పు బడుతు వెంటనే జూపూడి జాతికి భహిరంగ క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఐటీడీపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్,పట్టణ ఎస్. సి. సెల్ అధ్యక్షుడు అత్తోట శరత్,నియో జకవర్గ అధికార ప్రతినిధి అన్నవరపు రమేష్, కంచర్ల భూషణం, డేవిడ్, ఎలీషా,సుద్దపల్లి కిరణ్, యణమద్రి శివ, కటెవరం గిరి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని సాగనంపడమే బీసీల లక్ష్యం..టీడీపీతోనే బీసీల అభివృద్ధి



మంగళగిరి,మేజర్ న్యూస్: బీసీల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడేది ఒక్క తెలుగుదేశం పార్టీనే అని టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి పేర్కొన్నారు. మంగళగిరి పట్టణంలోని ఈద్గాహ్ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మ రావు, మంగళగిరి పట్టణం బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, మంగళరి రూరల్ బీసీ సెల్ అధ్యక్షులు కతారి అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం జయహొా బీసీ కార్యక్రమం నిర్వహించారు. జయహొా బీసీ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యచరణ,వైసీపీ ప్రభుత్వంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలు, బీసీలపై జరుగుతున్న దాడులపై ఈ కార్యక్రమంలో చర్చించారు. ఈ సందర్భంగా వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు తగిన గుర్తింపు టీడీపీనే ఇచ్చిందన్నారు. టీడీపీ హయాంలో బీసీలకు జరిగిన మేలుతో పాటు ప్రస్తుతం బీసీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు స్వయం ఉపాధిరుణాలు, చేతివృత్తులకు ఆదరణ పథకం కింద రాయితీపై పరికరాలు అందించినట్లు గుర్తు చేశారు. బీసీలు బలహీనులు కాదని, బలవంతులన్నదే తమ పార్టీ సిద్ధాంతమని అన్నారు. వైసీపీ హయాంలో 74 మంది బీసీలను హత్య చేయగా, 5 వేల మంది బీసీలపై దాడులు, అక్రమ జైలు నిర్భధాల కు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం రాగానే 34 శాతం స్థానిక సంస్థల రిజర్వే షన్లను 24 శాతానికి తగ్గించారని మండిపడ్డారు. జగన్‌ను ఇంటికి సాగనంపడానికి బీసీలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రూ. 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని జగన్ రెడ్డి దారి మళ్లించారని ఆరోపిం చారు. బీసీలు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూము లను స్థానిక వైసీపీ నేతలు దౌర్జన్యంగా ఆక్రమి స్తున్నారని చెప్పారు. గతంలో తెలుగుదేశం ఇచ్చిన అనేక సంక్షేమ కార్యక్రమాలను, 30కి పైగా పథకాలను రద్దుచేసి బీసీలను ఆర్థికంగా ఎదగకుం డా అణగదొక్కారని విమర్శించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను సైతం తగ్గించి వేలమంది బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా చేశారని, ఇప్పుడు ఇన్‌ఛార్జుల మార్పుల విషయంలోనూ బడుగులకే తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆక్షేపించారు. బీసీలకు తీరని అన్యాయం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ టీడీపీ హయాంలో బీసీలకు స్వయం ఉపాధి రుణాలు,చేతి వృత్తుల వారికి ఆదరణ పథకం కింద 90 శాతం రాయి తీపై పరికరాలు అందించిందని గుర్తుచేశారు. బీసీలకు ఇచ్చిన నామినేటెడ్ పదవులు కేవలం అలంకారప్రాయ ంగానే ఉన్నాయన్నారు. బీసీ కార్పొరేషన్‌కు రూపాయి కూడా ప్రభుత్వం కేటాయించలేదని విమర్శించారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించలేదనీ విమర్శించారు. బీసీలు బలహీనులు కాదని, వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తా మన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి మరల బయటకు ఎందుకు వచ్చారో ప్రజలందరూ ఆలోచించాలన్నారు. అప్పుడేమో జగనన్న నిధులు ఇవ్వకపోవడంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయానని మీడియా ముఖంగానే చెప్పిన వ్యక్తి మరల జగన్ చెంతకు చేరడంలో మర్మమేమిటో ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి అవినీతి బాగోతం అందరికి తెలుసాని విమర్శించారు. సీఎం జగన్, ఆళ్ల రామకృష్ణారెడ్డికి ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారని అని ప్రశ్నించారు. నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం బీసీలపై అక్రమ కేసులు పెట్టి అణచివేస్తుందని విమర్శి ంచారు. 99 శాతం హామీలు అమలు చేశామని చెబుతున్న జగన్ ప్రత్యేక హొూదా, రాజధానిపై ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. బీసీలను గుర్తించి ఆర్థికంగా బలోపేతం చేసి రాజకీయ ప్రోత్సాహాన్ని చంద్రబాబు అందించారన్నారు. జగన్ నియోజకవర్గానికి,నాకు తీవ్ర అన్యాయం చేశారని ప్రగల్భాలు పలికిన ఆర్కే మరల వచ్చి లోకేషన్‌ను ఓడిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిన్న ద్రోహి అయినవాడు ఈ రోజు మంచి వాడు ఏలా అయ్యాడని ప్రశ్నించారు. ఇసుక మీద ఎంక్వయిరీ వేశారని వచ్చావా? లేక రాజ్యసభ ఓటుకు ముడుపులు అందాయని వచ్చావా అని నిలధీశారు. లోకేష్‌ను గెలిపించడానికి బీసీలంతా సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణం,రూరల్ పరిధిలోని అన్ని గ్రామాలు, వార్డుల బీసీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యులకు నిజాయితీ ఎక్కువ - పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు, మేజర్ న్యూస్ : వైశ్య నాయకులు 'దైవ భక్తి వల్లో లేదా నమ్మకమో కానీ ఆర్య వైశ్యులు చాలా నిజాయితీగా ఉంటారు. సంపాదనలో 30-40 శాతాన్ని దేవాలయాలు, దానాలకే కేటాయిస్తుంటారు.' అని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బుర్రిపాలెంలోని పెమ్మసాని స్వగృహంలో టీడీపీ ఆర్య వైశ్య నాయకులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా వైశ్య నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తమ నాయకుల్లో 47 మందిపై దాడులు చేయించిందన్నారు. దాడులను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలతో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టామని తెలిపారు. ఈ ప్రభుత్వ అసమర్థ పాలనకు తోడు కరోనా కారణంగా పలు వ్యాపారాల్లో ఉన్న వైశ్యులు తీవ్రంగా నష్ట పోయారని, వారికి టీడీపీ తరఫున భరోసా కల్పించాలని నాయకులు కోరారు. సమస్యలను కూలంకషంగా విన్న తర్వాత పెమ్మసాని మాట్లాడుతూ తాను పక్కా అభివృద్ధి ప్రణాళికతో రాజకీయాల్లో అడుగు పెట్టానని, అందరినీ కలుపుకుని వెళ్లడమే ఆరోగ్యకరమైన రాజకీయానికి అవసరమని చెప్పారు. దీని వల్ల దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న, పేద వర్గాల వారికి చేయూతను అందించగలుగుతామని ఆయన తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు తల్లం శేఖర్, గుంటూరు 35వ డివిజన్ కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ టీడీపీ పార్లమెంటు కోశాధికారి కొనకళ్ల సత్యం, వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వలివేటి కృష్ణ, గుంటూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు నిడమానూరు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు





పెడన, మేజర్ న్యూస్ : స్థానిక శ్యామల నగర్ లో వేంచేసియున్న శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 20 వ వార్షికోత్సవం నేపథ్యంలో భీష్మ ఏకాదశి సందర్భంగా సుమారు 50 మంది దంపతులచే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను ఆలయం వద్ద నిర్వహించామని ఆలయ నిర్వాహకులు పడవల గౌరీపతిరావు తెలిపారు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు వృద్ధి నాగరాజు ఆధ్వ ర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. అనం తరం ఆలయ నిర్వాహకులు గౌరీపతి రావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిరోజు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. బుధవారం అనగా నేడు సువర్ణ పుష్పాల సేవ హోరతి,అలాగే మరుసటి రోజు గురువారం సహస్ర శుక్రవారం అష్ట దళ లక్ష్మి పద్మ పాదపూజ( స్త్రీల సౌభాగ్యం, వ్యాపార అభివృద్ధి సిరిసంపదల కొరకు) అలాగే శనివారం మాఘ శుద్ధ పూర్ణిమ సందర్భంగా శాంతి కళ్యాణ మహోత్సవం అదేరోజు సాయంత్రం స్వామివారి ఊరేగింపు తదుపరి ఆదివారం సరస్వతీ పూజ, సోమవారం ముత్యాల సేవ హోరతి, మంగళవారం సహస్ర పసుపు కొమ్ముల అర్చన,బుధవారం సహస్ర తులసీదళ అర్చన, గురువారం అనారోగ్యముల దూరం చేసే ఆరోగ్య ధనవంతరి తులసి జల అర్చనాభిషేకము, శుక్రవారం 108 ప్రసాదాల నివేదన హోరతి, శనివారం మహా విశిష్ట లడ్డు ప్రసాదం నివేదన, అదే రోజు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాక ఈ 13 రోజులు ప్రతిరోజు సాయంత్రం స్వామివారి సన్నిధిలో సువాసినులచే శ్రీ విష్ణు,శ్రీ లలిత సహస్రనామ పారాయణములు జరుపబడినని పేర్కొన్నారు. కావున భక్తులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



## అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో పాత బట్టల పంపిణీ

నందిగామ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ : పట్టణంలోని గాంధీ సెంటర్ లో భవన నిర్మాణ కార్మికులు,దినసరి కూలీలకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో "ఉచిత పాత బట్టలు పంపిణీ"చేశారు.నందిగామ కు చెందిన పలువురు అందజేసిన "పాత బట్టలను" 50 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవాసమితి అధ్యక్షులు పారేపల్లి సాయిబాబు, పబ్బతి జనార్దనరావు,శివకృష్ణ,డ్రైవర్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు. మీ ఇంట పాతవి,అవసరం లేని,పొట్టి కురచ అయిన పాత చీరెలు,పంజాబీ డ్రెస్సులు,ఫ్యాం ట్లు,షర్టు,చిన్న పిల్లల డ్రెస్సులు తదితర వస్తువులు ఉన్న యెడల మా సమితి ద్వారా ప్రతీ నెలా రెండవ ఆదివారం పేదలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

### చంద్రబాబు చేసిన మోసాలు, ద్రోహాలు, వెన్నుపోట్లకు

## దేవుడిచ్చిన గిఫ్టు లోకేష్ : కొడాలి నాని



గుడివాడ, మేజర్ న్యూస్: ఎన్టీఆర్ కు, రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలు, ద్రోహాలు, వెన్నుపోట్లకు దేవుడిచ్చిన గిఫ్టు లోకేష్ అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నవ యువకుడు అన్న లోకేష్ వ్యాఖ్యలకు కొడాలి నాని కౌంటర్ ఇచ్చారు. 75 ఏళ్ల వయసు ఉన్న చంద్రబాబుని ముసలోడు కాక ఏమనాలని ప్రశ్నించారు. లోకేష్ అనేవాడు బ్రెయిన్ లెస్ కిడ్ అని, చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి పట్టిన నిష్ట దరిద్రుడు లోకేష్ అన్నారు. లోకేష్ పర్యా మెన్స్‌తో తెలంగాణలో టిడిపి తుడిచి పెట్టుకుపోయిందని, శంఖారావం పేరుతో లోకేష్ నిర్వహిస్తున్న సభలు సంకనాకి పోతున్నాయని విమర్శిం చారు. సీఎం జగన్ లా ప్రజలకు చేసిన మేలు, చెయ్యబోయే మంచిని చెప్పుకోలేని చంద్రబాబు ఉత్త పుత్రుడు, దత్తపుత్రుడు, వదినమ్మ, చెల్లెమ్మలతో కలిసి ఎన్నికలకు రావడం సిగ్గుచేటన్నారు..

# 100 శాతం ఉత్తీర్ణత సాధనకు కృషిచేయాలి



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ : సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సహాయ సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహపు సంక్షేమ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సహాయ సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షే మ అధికారులు, వసతి గృహపు సంక్షేమ అధికారులతో కలెక్టర్ ఎస్.డి ల్లీరావు.. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బి.విజయ భారతితో కలిసి సమా వేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న పదో తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ మార్చి 1 నుంచి ఇంటర్మీడియెట్, మార్చి 18 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వసతి గృహాల్లో ఉండి చదువుతున్న విద్యార్థులు అందరూ ప్రథమ శ్రేణితో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా సన్నద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు వారి తల్లిదండ్రులతకు ఎంత ఆనందం కలుగుతుందో అంత కంటే ఎక్కువ ఆనందం మీకు సొంతమవుతుందని పేర్కొన్నారు. సబ్జెక్టు నిపు ణులు, ట్యూటర్లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, విద్యార్థులు ఏ అంశాల్లో వెను కబడి ఉన్నారో ఆయా అంశాలపై పట్టు సాధించేలా చూడాలన్నారు. ఎప్ప టికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహించి విద్యార్థుల పురోగతిని విశ్లేషించి.. వారిని సరైన విధంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థి జీవితంలో ఈ పరీక్షల ప్రాధాన్యం ఏంటనేదాన్ని తెలియజెప్పి.. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే లా ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించాలని సూచించారు. కాన్సెప్ట్‌లపై పట్టు సాధించేలా విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడి మంచి ఆహారాన్ని అందించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. సమావేశంలో సహాయ సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ అధికారులు, వసతి గృహపు సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.





## నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా

నందిగామ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ : నిరుద్యోగ రహిత విజయవాడ పార్లమెంటును చూడటమే ప్రధాన లక్ష్యంగా నందిగామ, జగ్గయ్యపేట ని యోజకవర్గాల యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు విజయవాడ పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో, టి ఎన్ ఎస్ ఎఫ్ సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలి పారు. మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత,ఐటిడిపి, తెదేపా నేతల బృందంతో కలిసి మెగా జాబ్ మేళా పోస్టర్ ను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఆవిష్కరించారు.వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు యువతకు ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు యువత వలసలు వెళ్ళిపోతున్నారు.ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ భవనం పరిశీలన



నందిగామ, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్: పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తాత్కాలిక భవనాన్ని ప్రత్యేకంగా వచ్చిన సెంట్రల్ టీమ్ తో కలిసి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పరిశీలించారు.ఈ ఏడాది నుంచే కేంద్రీయ విద్యాలయం తాత్కాలిక భవనంలో అడ్మిషన్లు ప్రారంభించి.. తరగ తులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ప్రత్యే కంగా వచ్చిన కేంద్రీయ విద్యాలయ అధికారులు తాత్కాలిక భవనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కేంద్రీయ విద్యాలయం తాత్కాలిక భవనంలో అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశాం.. తరగతులు నిర్వహించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాం.. ఉన్నతాధి కారుల నిర్ణయమే తరువాయి.. విద్యా సంవత్సరాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం అని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం హనుమంతుపాలెం లోని టిడ్కో ఇళ్ల వద్ద కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవనానికి కేటా యించిన స్థలాన్ని.. అప్రోచ్ రోడ్డును పరిశీలించారు.నందిగామ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకే శ్రమిస్తున్నాం.. అవకాశం ఇచ్చిన ప్రజలకు మంచి చేసేందుకు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం.. గత పాలకులు చేయలేని పనులను.. ఈ నాలుగున్నరేళ్లలో మా హయాంలో చేసి చూపించాం.. అనేది సంతృప్తినిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ



గన్నవరం, ఫిబ్రవరి 20, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుద్ధవరం సగరపేటలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గుదిమెళ్ళ దిలీప్ కు మార్ ఆచార్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గం.39.నిమి షాలకు మృగశిర నక్షత్ర, మేష లగ్నంలో పాంచరాత్ర అగమన శాస్త్ర ప్రకా రం విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, స్వామి వారి విగ్రహ దాతలు, ధ్వజస్తంభ దాతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



## రాష్ట్ర భవిష్యత్తు, యువత భవిష్యత్తు కాపాడుకోండి

**జి కొండూర్ మేజర్ న్యూస్ :** మైలవరం మీడియా సమావేశంలో పాల్గొన్న తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూరాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే 2024 ఎన్నికలలో మైలవరం నియోజకవర్గంలో నూతనంగా ఓటు హక్కు వచ్చిన సుమారు పదివేల ఎనిమిది వందల మంది(10800) కొత్త ఓటర్లు చంద్రన్న బలపరచాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తు, కోసం అలాగే యువత భవిష్యత్తు కాపాడుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గుడిపూడి శివ శంకర్ మాట్లాడుతూ నారాచంద్రబాబునాయుడు మరల ముఖ్యమంత్రి అయితే యువతకు బంగారు భవిష్యత్తు కల్పిస్తారని, ఉపాధి కల్పన చేస్తారని, ఉద్యోగాలు కల్పన ప్రభుత్వ ఉద్యోగాల, ఖాళీలు భర్తీ, టీచ ర్ పోస్టులు భర్తీ వంటివి చేస్తూనే, నిరుద్యోగ యువతకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తారని, కావున నూతన ఓటర్లు చంద్రబాబు కి మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు.టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి దొండపాటి విజయకుమార్ మాట్లాడుతూ మైలవరంలో గల పదివేల ఎనిమిది వందల మంది నూతన ఓటర్లకు తమ భవిష్యత్తు బాగుండాలంటే సైకిల్ కి ఓటు వేసి చంద్రబాబుకి మద్దతు ఇచ్చి, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మైలవరం తెలుగు యువత అధ్యక్షుడు లంక లితిష్ మాట్లాడుతూలి చంద్రబాబు నాయుడు వస్తేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని, ఉద్యోగాలు కల్పన చేస్తారని, ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో విప్ల వాత్మక మార్పులు తీసుకువచ్చి, ఉపాధి కల్పన సృష్టిస్తారని, కావున నూతన ఓటర్లు చంద్రబాబు కి మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ప్రేమ్ సాగర్,నందేటి భార్గవ్,బెనర్జీ, కర్రి సుదీప్, గంగ, శ్యామ్,గోపి, నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రక్షణ కరువైంది



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పై హత్యాయత్నం చేసిన డాక్టర్ రామచంద్ర రెడ్డి అతని అను చరులపై హత్య యత్నం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్. దళిత రత్న పరిశపోగు రాజేష్ డిమాండ్ చేశారు. అలాగే ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో అత్యవసర చికిత్స పొందుతున్న మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి త్వరగా కోలుకోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులకు కార్యకర్తలకు, మీడియా ప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందని, ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని రాజేష్ కోరారు.

## వ్యవస్థలను గౌరవించలేని వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం దౌర్భాగ్యం



**గుడివాడ, మేజర్ న్యూస్:** పత్రిక ప్రతినిధిపై జరిగిన దాడిని సభ్య సమాజంలో ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారని గుడివాడ టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఈ విషయమై టీడీపీ నాయకులతో కలిసి రాము మంగళవారం మీడియాతో మాట్లాడారు. అధికార వైసీపీ చేసే తప్పులు, అరాచకాలను ఎత్తి చూపడమేనా మీడియా చేసిన పాపమని మండిపడ్డారు. సభలకు వస్తే జర్నలిస్టులను కొడతాం, యజమాన్యాలను చంపేస్తామనడం నియంతల పాలనలో కూడా జరగలేదని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా ఎలాగో పనికిరాని కొడాలి నాని కనీసం, మనిషిగా అయిన ప్రవర్తించాలని సూచించారు. కొడాలి నాని వ్యాఖ్యలు చూస్తుంటే ప్లాన్ ప్రకారంగానే దాడి జరిగినట్లుగా అర్థమవుతుందన్నారు. వైసీపీ సైకోల దాడిలో గాయపడిన ఆంధ్రజ్యోతి ప్రతినిధికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు సానుభూతి తెలిపి, సంఘటనను ఖండించారు.

# వచ్చే ఎన్నికల్లో కొడాలి నానికి భంగపాటు తప్పదు

### టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము



**గుడివాడ, మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల్లో గుడివాడ ఎంఎల్ఏ కొడాలి నానికి భంగపాటు తప్పదని టీడీపీ ఇన్చార్జి వెనిగండ్ల రాము జోస్యం చెప్పారు. గుడివాడ 16వ వార్డులో టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము నేతృత్వంలో ఇంటింటికి టిడిపిలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజానీకానికి వివరించిన వివరించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఏ వీధికి వెళ్ళిన ప్రజలు చెబుతున్న సమస్యలను వింటుంటే బాదేస్తుందన్నారు. గత ఐదేళ్లుగా ప్రజల సమస్యలను పట్టించుకునే తీరిక ఎమ్మెల్యేకు లేకుండా పోవడం విడ్డూరమన్నారు. 20ఏళ్లుగా గుడివాడకు కొడాలి నాని చేసిందేమీలేదని, ఎక్కడికెళ్లినా సమస్యలను ప్రస్తావిస్తున్నార న్నారు. ప్రజల ఆదరణ చూస్తుంటే వచ్చేఎన్నికల్లో కొడాలి నానికి భంగపాటు తప్పదన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు, పోయేకాలం దాపరించిన కొడాలి నాని ఇష్టం వచ్చినట్లు విర్రవీగుతున్నాడన్నారు. ప్రజాగ్రహానికి రాజ్యాలే గల్లంతయ్యాయి, అహంకారి నాని ఎంతఅని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, యలవర్తి శ్రీనివాస, యార్లగడ్డ సుధారాణి, జనసేన నాయకులు మజ్జి శ్రీనివాస్, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టీడీపీ నాయకులు కంచర్ల సుధాకర్, లింగం ప్రసాద్, వసంతవాడ దుర్గారావు, కొడాలి రామరాజు, షేక్ ఇబ్రహీం, అందుగుల్ల యేసు పాదం, సిరిపురపు తులసి రాణి, షేక్ జానీ,షేక్ సర్కార్, సయ్యద్ జబీన్, గద్దం ప్రకాష్ దాస్, మహ్మద్ రఫీ, నిమ్మగడ్డ సత్యసాయి, నూర్, మిక్కిలినేని రమేష్, కొల్లు రమ్య, గుడివాడ జోన్స్, మెరుగు మోజేష్, బలసాని భవాని శంకర్, కనకాంబరావు, కంచర్ల మోజేశ్, జనసేన నాయకులు శ్రీనివాసరావు, కొదమల గంగాధర్, సాయన రాజేష్,16వ వార్డు టీడీపీ నాయకులు కనకారావు మహమ్మద్ సాహిజుద్దీన్, చల్లా బాబ్జి, చల్ల బాలాజీచల్లా శివ, పల్లపు బాబు, బండి సుబ్రమణ్యం, పెద్ది శ్రీను, ద్రోణాదుల కుమార్, బూసి భాస్కర్, అచ్చి శ్రీను, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక సత్యదేవుని వ్రతాలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల ఆస్థాన మండపంలో భీష్మ ఏకాదశి పర్వది నాన్ని పురస్కరించుకుని మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను వైభవంగా నిర్వహించారు. వై.కా.శన ఆగమ శాస్త్ర ప్రకారం జరిగిన ఈ కార్యక్రమంలో సుమారుగా 100 దంపతులు పాల్గోని వ్రతాలు నిర్వహించగా ఆగమ పండితులు దివి నరసింహామూర్తి వ్రతాలు నిర్వహించి వ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు వ్రతాల్లో పాల్గొన్న వారికి ఉచితంగా పూజ సామాగ్రి అందచేశారు. గీతామందిరంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోని విష్ణు సహస్ర నామ సోత్ర, లలిత సహస్ర నామ సోత్రం సామూహికంగా పారాయణ పతనం చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు గీతామందిరం కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరిబాబులు ఏర్పాట్లను పర్యవేక్షించగా ఆలయ అర్చక స్వామి బాలకృష్ణమాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

# జర్నలిస్టులు నిరసన ర్యాలీ






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పత్రికా ఫోటో గ్రాఫర్ శ్రీకృష్ణపై దాడికి నిరసనగా నియోజకవర్గ జర్నలిస్టులు నిరసన ర్యాలీ చేసి దర్నా నిర్వహించారు. రాప్తాడు ఘటన పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి ఫోటో జర్నలిస్ శ్రీ కృష్ణపై దాడి చేసిన వారిపై ఆత్యయత్నం కేసు నమోదు చేసి దోషలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని జర్నలిస్ట్ సంఘ నేతలు డిమాండ్ చేశరు. అనంతపురం జిల్లా రాప్తాడు సిద్దం సభలో ఆంధ్రజ్యోతి ఫోటో గ్రాఫర్‌పై వైసిపి నేతలు దాడి చేయడం అత్యంత హేయమైన సంఘటన రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను తెలియచేస్తుందని జర్నలిస్ట్ సంఘ నేతలు పేర్కొన్నారు. అవనిగడ్డ దివి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో మంగళవారం జర్నలిస్టులు నిరసన ప్రదర్శన చేపట్టి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని నినాదాలు చేశారు. అవనిగడ్డ ప్రస్ క్లబ్ నుండి జర్నలిస్టులు రాజీవ్ చౌక్ వద్దకు చేరుకుని దర్నా నిర్వహించి ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిటి మండలి కేశవికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టలపై నానాటికి దాడులు పెరుగుతున్నాయని అధికార పార్టీకి చెందిన వ్యక్తులు జర్నలిస్టలపై దాడులకు తెగబడటం దుర్మార్గమైన చర్యగా అవివర్ణించారు. ఏ మిడీయ సంస్థ జర్నలిస్ట్ అయిన జర్నలిస్టేనని, ఇష్టం లేని మిడియా సంస్థలలో పనిచేసే జర్నలిస్టలపై దాడులకు తెగబడటం మంచి సంస్కృతి కాదన్నారు. రాప్తాడులో జరిగిన సంఘటన పత్రికా స్వేచ్ఛపైన ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణిస్తూ దాడులను సమర్ధించుకునేలా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాట్లాడటం రాష్ట్రంలో రాజ్యాంగ హక్కులు ప్రజాస్వామిక విధానాలు ఏ విధంగా అమలుఅవుతున్నాయో తెలియచేస్తుందన్నారు. రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని జర్నలిస్టలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. శ్రీ కృష్ణపై దాడి చేసిన వారిపై ఆత్యయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ సంఘానికి హై కోర్డు న్యాయవాది సైకో రాజశేఖర్‌తో పాటు పలు బిసి సంఘాల నాయకులు మద్దతు తెలియచేశారు. అవనిగడ్డ ప్రస్ క్లబ్ సభ్యులు అప్పికట్ల శ్రీనివాసరావు, ఎపియుడబ్యూజె నాయకులు గడ్డిపాటి సుదీర్‌బాబు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పెనుమాక సద్గునరావు, ప్రైమ్ 9 బ్యూరో గరికిపాటి వెంకట సాంబశివరావు(శివ), ఐజెయు సభ్యులు పెరవలి రవి, జర్నలిస్ట్ సంఘాల నేతలు, నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలియచేశారు.

## మీడియాపై దాడులు దుర్మార్గం

**నందిగామ ఫిబ్రవరి 20 మేజర్ న్యూస్:** అనంతపురం సిద్ధం సభలో వైసీపీ మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన విలేకరి కృష్ణకి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన సంఘీభావంగా ఉంటుందని, దాడిని ఖండిస్తున్నామని నియోజ కవర్గ బ్రాహ్మణ సంఘటన అధ్యక్షురాలు కల్పన నందిరాజు వారి కార్యా లయం నుండి మంగళవారం వెలువడిన ఓ ప్రకటనలో తెలిపారు. పత్రికా విలేకరులను ఈ విధంగా హింసించటం, గాయబరచటం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. సమాజంలో జరిగే మంచి చెడులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే విధంగా విలేకరులు ఉంటారని, అటువంటి వారిపై దాడి సరైనది కాదని కోర్ కమిటీ సభ్యుడు నందిరాజు ప్రకాష్ ప్రకటనలో అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ హనుమంతరావు, అనురాధ, మూర్తి, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా

## జిల్లాలోని 363 జంటలకు సంబంధించి 2.88 కోట్ల రూపాయల మెగా నమూనా చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్






**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 363 మంది లబ్ధిదారులకు 2.88కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాల కింద అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి లోని వారి క్యాంపు కార్యాలయం నుండి వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాది తోఫా 5వ విడత కింద 10,132 జంటలకు 78.53 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం పంపిణీ చేసే కార్యక్రమాన్ని వర్చువల్ గా లాంఛనంగా ప్రారంభించి బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. మచిలీపట్నం నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాజీ మంత్రి మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని నానితో కలసి పాల్గొన్నారు. అనంతరం జిల్లాలోని 363 జంటలకు సంబంధించి 2.88 కోట్ల రూపాయల మెగా నమూనా చెక్కును లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా, మైనారిటీ వర్గాల ఆడపిల్లలకు వైఎస్ఆర్ షాదితోఫా ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు నాలుగు విడతలుగా ఆర్థిక సహా యం అందించిందని నేడు 5వ విడతగా జిల్లాలో అక్టోబరు– డిసెంబరు 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న 363 జంటలకు 2,88,05,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తోం దన్నారు. ఆ ప్రకారం జిల్లాలో ఇప్పటివరకు 5 విడతలుగా 2005 జంటలకు 15,85,20,000 రూపాయల ఆర్థిక సహాయా న్ని అందించామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**కొందరు లబ్ధిదారుల అభిప్రాయాలు**

**మహమ్మద్ ఫిరోజ్, నాహిద్ కుల్స్ మీ, జవహర్ పేట మచిలీపట్నం:** మహమ్మద్ ఫిరోజ్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చనిపోయారని, తాను బీకాం డిగ్రీ వరకు చదువుకున్నానని, మొబైల్ టెక్నీషియన్ గా ఒక షాపులో పనిచేస్తున్నానని, తనది పేద కుటుంబమని, గత సంవత్సరం అక్టోబర్ 29వ తేదీన తాను వివాహం చేసుకున్నా నన్నారు. తాను చాలా ఆర్థిక ఇబ్బందులు




ఎదుర్కొంటున్నానని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష రూపాయలు తన కుటుంబానికి ఎంతో ఉపయోగప డుతుందని, ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తు న్నానన్నారు.

**గుమ్మడి వెంకటేశు, విశ్వజ పెనుమత్స గ్రామం, పమిడిముక్కల మండలం :** తాను ఎస్సీ కులంకు చెందిన పేదవా డినని, తన తల్లిదండ్రులు వ్యవసా యంపై ఆధారపడి జీవిస్తున్నారని, తాను బీటెక్ చదువుకున్నానని, చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని, తన తండ్రికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో తండ్రికి తోడుగా వ్యవసాయం చేసుకుంటున్నానని, గత సంవత్సరం అక్టోబర్ 26వ తేదీన వివాహం చేసుకున్నా న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాహ ఖర్చుల కోసం లక్ష రూపాయలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తమ కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి



ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడీ పి ఎస్ ఆర్ ప్రసాద్, కేఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షంసున్నిసా, మాజీ మున్సిపల్ చైర్మెన్ షేక్ సిలార్ దాదా, సాంఘిక సంక్షేమ శాఖ పర్యవేక్షకులు బాబురావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధం సభలో ఎప్పటిలాగే అబద్ధాలు చెప్పిన జగన్

**పెదన, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో సిద్ధం సభలో ఎప్పటి మాది రిగానే అబద్ధాలు, అభుతక ల్పనలు ప్రజలకు మరోసారి వినిపించారని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు అన్నారు. ఈ మేరకు



మంగళవారం పట్టణంలో మున్సిపల్ కార్యాల యం ఎదుట టీడీపీ నాయకులు సెల్ఫి ఛాలెంజ్ చేశారు. అనంతరం బొడ్డు మాట్లాడుతూ 4 సం వత్సరాలు 10 నెలలు కాలంలో ఆంధ్ర ప్రదేశ్ లో ఒక్క పరిశ్రమని కూడా తీసుకురాని జగన్, అనేక ఐ.టీ పరిశ్రమతో పాటు అనేక పరిశ్ర మలను తీసుకువచ్చిన చంద్రబాబు హయాంలో అభివృద్ధి చేయలేదనటం జగన్ అసత్య ఆరోప ణల పరాకాష్టకు నిదర్శనమని అన్నారు. అంతే గాక ఏ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాబినెట్ హోదా లో ఉండి కూడా పట్టణ అభివృద్ధిని మరిచి తన, తన అనుచరుల అభివృద్ధిని మాత్రం చేసుకు న్నాడని ఏ దేవ చేశారు. పట్టణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని కేవలం మున్సి పల్ కార్యాలయంతో సహా గతంలో టిడిపి హ యాంలోనే జరిగిందని పేర్కొన్నారు. 99 శాతం హామీలను అమలు చేశామని చెప్పిన జగన్ మద్యపాన నిషేధం,నిరోద్యోగ సమస్య వంటి అనేక హామీలను అమలు చేయలేదని అన్నారు. జగన్ నవరత్నాల పేరుతో ప్రజలను మభ్య పెట్టీ, ఆంధ్ర యువతను గంజాయి, అక్రమ మద్యం, మత్తు పదార్థాలకు బానిసలు చేశారని తెలిపారు.

అభివృద్ధి విషయంలో నారా చంద్రబాబు నాయుడు విసిరిన సవాలుకు జగన్ సిద్ధమా అని అన్నారు. పెదన పట్టణ అభివృద్ధి తెలుగుదేశం హయంలోనే జరిగిందని అందుకు పెదన పుర పాలక సంఘ భవన నిర్మాణం, ప్రభుత్వ హాస్ప టల్ నిర్మాణం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణం, అన్నా క్యాంటీన్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గడచిన నాలుగున్నర సంవత్సరాలలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధా న కార్యదర్శి వాహాబ్ ఖాన్, అనుముల పూర్ణచంద్రరావు, వెలికట్ల ప్రసాద్ అజయ్ కుమార్, వేములవాడ జనార్ధన్, వంగపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## 13, 26వ డివిజన్‌లలో పలు రోడ్డు పనుల ప్రారంభం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంగళవారం స్థాని క 13, 26వ డివిజన్లో చేపట్టిన సీసీ రోడ్, డ్రైన్ నిర్మాణ పనులకు పేర్ని కిట్టు శంకుస్థాపన చేశారు. మచిలీపట్నం వైసీపీ అభ్యర్థిగా సీఎం జగన్ తనను ప్రకటించిన తర్వాత తన విజ్ఞప్తి మేరకు నియోజక వర్గ అభివృద్ధికి రూ.20కోట్లు మంజూరు చేశారని నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)తెలిపారు. ఆ నిధులతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, ముడా చైర్ పర్స న్ బొర్రా భవాని విఠల్, డిప్యూటీ మేయర్లు, కార్పొ రేటర్లు, వైసీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.





## సూపర్ సిక్స్' పథకాలతో టీడీపీ - జనసేన విక్టరీ తథ్యం

**నందిగామ, ఫిబ్రవరి 30, మేజర్ న్యూస్:** పట్టణంలో ఎనిమిదో వార్డులో నియోజకవర్గ తెలుగుదేశం తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు నారా చంద్ర బాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను కరపత్రం ద్వారా వివరించారు. బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికీ మంచి నీరు, పూర్ టు రిచ పథకాలకు రాష్ట్ర ప్రజల్లో అపూర్వ ఆదరణ లభిస్తుంది. ప్రతిఇంటికీ వెళ్లి మినీమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంచుతూ పథకాల గురించి తెలియజేశారు. చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలు మేలు జరుగుతుంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ కత్తురోజుల శ్రీనివాస్ చారి, సీనియర్ నాయకులు వడ్డెల్లి సాంబశివరావు, షేక్ కాజా, అన్నవరపు వెంకటేశ్వరరావు, దారెల్లి బుజ్జి, రాటకొండ రమణ, అన్నం బుచ్చిబాబు, చావా సురేష్, పోపూరి కొండల రావు, అబ్బూరిరాము, పట్టణ ఉపాధ్యక్షుడు కుప్పాకుల శ్రీనివాసరావు, రంగిశెట్టి హుస్సేన్ రావు, ఎరగని కోటేశ్వరమ్మ, కామసాని ఉదయ్ కుమార్, కాకాని బోయిన నాగేశ్వరరావు, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు వాలంటీర్లు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగింది. గుడివాడ టౌన్ పరిధిలోని510, రూరల్ మండల పరిధిలోని 238మంది వార్డు,గ్రామ వాలంటీర్లలో ఉత్తమ సేవలు అందించిన అందించిన గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న సేవావజ్ర పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే కొడాలి నాని, ఒక్కొక్కరికి 15,30,45వేల చొప్పున నగదు ప్రోత్సాహాన్ని ఇస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో పురస్కారాలకు అర్హత కోల్పోయిన 38 మంది వాలంటీర్లకు ఒక్కొక్కరికి 15 వేల చొప్పున, 5లక్షల70వేల వ్యక్తిగత నగదును ఎమ్మెల్యే కొడాలి నాని ప్రోత్సాహంగా ప్రకటించారు. ప్రజలపై మమకారంతో స్వచ్ఛందంగా గౌరవ వేతనంతో పని చేస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా వాలంటీర్లు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే నాని కొనియాడారు. ఎటువంటి వివక్షత చూపకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న వాలంటీర్లను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. కుటుంబ సభ్యుడు మాదిరి ప్రజలకు సహాయం చేస్తున్న వాలంటీర్ల పేరు చెబితే చంద్రబాబు ఉలిక్కి పడుతున్నాడని ఎమ్మెల్యే నాని అన్నారు. వానర సైన్యాన్ని చూసి లంకాధిపతి రావణుడు ఎలా వణికి పోయాడో రాజకీయ రావణాసురుడు చంద్రబాబు అండ్ కో బ్యాచ్ వాలంటీర్లను చూస్తే అలాగే వణికి పోతున్నారన్నారు. ప్రజలకు అన్యాయం చేసే రాజకీయ రావణాసురుడిని, వానర సైన్యం మాదిరి వాలంటీర్లు తరిమికొట్టాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి జరుగుతుందో, వాలంటీర్లు ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. సేవా దృక్పథంతో ప్రజలకు సేవ చేస్తున్న వాలంటీర్లతో అతి త్వరలో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తానని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ గద్దె పుష్పరాణి, జడ్పిటిసి గొళ్ళ రామకృష్ణ, గుడివాడ మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం, ఎండిఓ జ్యోతి, గుడివాడ పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యూత్ అధ్యక్షుడు మెరుగు మాల కాళీ, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, వైస్ ఎంపీపీ బట్టు జ్యోతి, పార్టీ నాయకులు రేమల్లి నీలకాంత్, ఎంవి నారాయణరెడ్డి, వీరిశెట్టి నరసింహారావు, షేక్ సయ్యద్, ఆర్కె, వెంపల అప్పారావు, చుండూరి శేఖర్, వెంపటి సైమన్, డాక్టర్ మలిరెడ్డి రవి, పింకీ, జిల్లా రఘు, అలీ బేగ్, పలువురు ప్రజా ప్రతినిధులు, వాలెంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వివక్ష లేని వ్యవస్థ సమాజంలో తీసుకురావాలన్నదే వాలంటీర్ల ఏకైక లక్ష్యం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు, సంక్షేమ సారథులు వాలంటీర్లేనని, వివక్షలేని వ్యవస్థ సమాజంలో తీసుకురావాలన్నదే వాలంటీర్ల ఏకైక లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను సేవ వజ్ర, సేవా రత్న, సేవా మిత్రాలతో సన్మానించే వాలంటీర్లకు వందనం కార్యక్రమం ఉదయం కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మార్కెట్ యార్డ్ సమీపంలో శ్రీ కృష్ణ ఏసీ కళ్యాణ మండపంలో కంకిపాడు మండలానికి చెందిన వాలంటీర్లకు, సాయంత్రం కానూరు గ్రామంలోని మన గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో పెనమలూర రూరల్ తాడిగడప అర్బన్ ప్రాంతాలకు చెందిన వాలంటీర్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ హాజరై ఎంపిక కాబడిన ఇద్దరు సేవా వజ్రలకు, ఐదుగురు సేవారత్న లకు నగదు బహుమతులను అందజేయడంతోపాటు, మెడల్ ప్రశంసాపత్రం, దుశ్శాలువాతో 356 మంది వాలంటీర్లను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉంటే ఏ ఒక్క రాష్ట్రంలో అమలు కానీ వాలంటరీ వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. 25 రకాల పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని వారిది ప్రభుత్వ ఉద్యోగం కాకపోయినా కేవలం సేవ చేయాలనే తపనతో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్న గొప్ప సేవకులు, క్రమశిక్షణ గల సైనికులే వారని ఈ సందర్భంగా ఆయన వాలంటీర్లను ప్రశంసించారు. రాష్ట్రంలో వాలంటీర్ల ద్వారా డిబిటి, నాన్ డిబిటి పథకాల ద్వారా ఇప్పటి వరకు 3 లక్షల రూపాయల కోట్ల రుపాయల విలువైన మంచిని నాలుగేళ్లలో ప్రజలకు అందించి, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటివద్దకు అందిస్తూ,ప్రజల జీవితాలలో ఒక భాగమైన వాలంటీర్ వ్యవస్థ ను ప్రపంచంలోనే మొదటి సారిగా మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారని,వాలంటీర్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. తమ సేవా కార్యక్రమాల ద్వారా వాలంటీర్లు నేడు సమాజంలో తల ఎత్తుకొని గౌరవంగా జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి లబ్ధిదారులకు మధ్య పైకి ఏమాత్రం కనిపించని అదృశ్య తరంగమే వాలంటీర్లు అని నేడు ప్రజల జీవన విధానంలో ఒక భాగమయ్యారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో మంచి ప్రజాదరణ పొందాయన్నారు. ఈ పథకాలను గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వాలంటీర్ల తోడ్పాటుతో ప్రజల ఇంటి వద్దకే చేరవేసే విధంగా ప్రణాళికాబద్ధంగా అమలుపరుస్తున్నారన్నారు. ఆనాడు ఏమైతే హామీలు ఇచ్చారో వాటిని అమలుపరుస్తూ ప్రజా నాయకుడిగా ముఖ్యమంత్రి వెలుగొందుతున్నారు. ప్రజలకు ఏమి అవసరం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది వాలంటీర్లేనని, అంతటి ప్రాముఖ్యతను సి ఎం జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లకు కల్పించారన్నారు. మన రాష్ట్రంలో ఐదు కోట్ల మంది జనాభా కు 66 లక్షల పెన్షన్లు ఇస్తున్న ఘన చరిత్ర జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వాలంటీర్ల కు అవార్డులను వరుసగా నాలుగవ ఏడాది వాలంటీర్లకు అందజేయడం తమ భాగ్యమని మంత్రి జోగి రమేష్ తెలిపారు. ఈ విధమైనటువంటి ప్రోత్సాహాన్ని అందజేస్తున్న జగనన్న చేపట్టబోయే ప్రతి కార్యక్రమం సైతం ప్రజల చెంతకు చేరవేయడంలో చురుకుగా పని చేయాలని తెలుపుతూ వాలంటీర్ల తరపున జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. సేవా వజ్ర కింద ఇప్పటి వరకూ 30 వేల రూపాయల నగదు పురస్కారం అందిస్తుండగా ఈ మొత్తాన్ని 45 వేలకు పెంచారని సేవా రత్న అవార్డు విజేతలకు ఇచ్చే మొత్తాన్ని 20 వేల నుంచి 30 వేలకు పెంచారన్నారు అలాగే సేవామిత్రగా నిలిచిన వాలంటీర్లకు ఇచ్చే మొత్తాన్ని పది వేల నుంచి 15 వేలకు పెంచారు. కంకిపాడు మండలంలో దేవిక మధు, షేక్ శిరీష బేగంలకు సేవావజ్ర పథకాలు లభించగా, సేవారత్నలుగా అనూష పావని, వరలక్ష్మి, మద్దూరు శీలక్ష్మి, నాగ వాసవి,, గొడవర్రు గ్రామానికి చెందిన దివ్యలకు సేవారత్న పురస్కారాలు లభించాయి. ఇటీవల చోడవరం గ్రామానికి చెందిన కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించిన వాలంటీర్ జోజిబాబు ఆత్మకు శాంతి చేకూరాలని సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం తన వ్యక్తిగతంగా చేస్తున్నాని మంత్రి జోగి రమేష్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనూష, తాడిగడప మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కంకిపాడు మండల జడ్పిటిసి సభ్యుడు బాకీ బాబు, టిడ్కో డైరెక్టర్ రాఘవరావు (చిన్నారి) పెనమలూరు సర్పంచ్ల సంఘం అధ్యక్షులు,చోడవరం సర్పంచ్ కాకర్ల వెంకటరత్నం, పెనమలూరు సర్పంచ్ లింగాల భాస్కర్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ చిన్నా, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అభివృద్ధి ఎవరిదో... విధ్వంసం ఎవరిదో..

# చర్చించేందుకు నేను సిద్ధం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన రాతియుగమో తేల్చుకునేందుకు చర్చకు వచ్చే దమ్ము జగన్‌మోహన్‌రెడ్డికి ఉందా... అని టిడిపి నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కి సవాల్ విసిరారు. మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బూటకపు ప్రసంగాలు వద్దు.. దమ్ము ఉంటే బహిరంగ చర్చకు జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధమా అని అన్నారు. జగన్ సిద్ధం అని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెబుతున్నారని 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్‌కు రాజకీయంగా చివరి ఛాన్స్ అని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఓటమి భయంతో జగన్‌మోహన్‌రెడ్డి బదిలీలు అంటూ 77 మందిని మడతపెట్టారని, మిగిలిన వారిని 50 రోజులలో జనం మడత పెడతారని 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకున్న జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని రాష్ట్రంలో ఏ మూల చూసిన అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదని, ఈ 5 సంవత్సరాల పాలనలో ఏ ఊరికి వెళ్ళినా విధ్వంసం కనిపిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో నిజమైన పెత్తందారు జగన్‌కు 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం అని టిడిపి తెచ్చిన 120 సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయడానికి జనం అంతా ఎదురుచూస్తున్నారన్నారు. మహిళల కోసం 22 పథకాలు తెచ్చిపెట్టిన పార్టీ టిడిపి అని గుర్తుచేశారు. 1.50 లక్షల కోట్ల మద్యం అమ్మిన జగన్ విశ్వాసనీయత గురించి చెబితే జనం నమ్మాలా అని ప్రశ్నించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి రైతుల సబ్సిడీలు నిలిపివేసిన జగన్‌కు రాయలసీమలో సభ పెట్టే అర్హత లేదన్నారు. విభజన అనంతరం టిడిపి ప్రభుత్వ హాయాంలో అనేక అడ్డంకులు సవాల్లు అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పధంలో తీసుకువెళ్ళి జగన్‌మోహన్‌రెడ్డి తన విధ్వాంస పాలనతో విభజన కంటే ఎక్కువ నష్టం చేశారన్నారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని తమ జీవితాలు నాశనం చేసిన ఫ్యాన్ రెక్కలు విరగకొట్టడానికి రాష్ట్ర ప్రజలు కసితో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు రఘునాథ్, మండల రాం మోహన్‌రావు, మోగావత్తు గోపి, విశ్వనాధుని మురళి, యలవర్తి చిన్న, కురాకుల ప్రసాద్, రేపల్లె కృష్ణారావు, చెన్ను బాబూరావు, పులిగడ్డ నాంచారయ్య, రాజబాబు, రేపల్లె అంకినీడు, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా చలమలశెట్టి వారి ఇంట

# శ్రీనివాస కళ్యాణం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పవిత్ర మాఘ మాసం - ఏకాదశి సందర్భంగా మంగళవారం లోక కళ్యాణార్థం మచిలీపట్నం చలమలశెట్టి వారి ఇంట శ్రీ శ్రీనివాస కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఫార్మర్ మున్సిపల్ చైర్ పర్సన్, గ్రీన్ కో డైరెక్టర్ చలమలశెట్టి వెంకటలక్ష్మి - డా. సురేంద్ర దంపతులు సమాజ హితం కోరి శ్రీ స్వామివార్ల కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిపించారు. చలమలశెట్టి వెంకటలక్ష్మి - డా. సురేంద్ర దంపతులు పీటల మీద కూర్చుని శ్రీ స్వామివార్ల కళ్యాణం వైభవంగా జరిపించారు. మంగళవారం ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో సాగిన శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, చలమలశెట్టి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, గ్రీన్ కో సంస్థ సిబ్బంది, హితులు, స్నేహితులు పాల్గొని శ్రీ స్వామి వారి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పెద్దలు చలమలశెట్టి వెంకటలక్ష్మి - డా. సురేంద్ర దంపతులకు ఆశీస్సులు అందించగా పిన్నలు వారి ఆశీస్సులు పొందారు.

## వార్షికోత్సవాల సందర్భంగా

# దొంతులమ్మకు ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం ఉల్లింగిపాలెంలో వేంచేసియున్న మచిలీపట్నం గ్రామ దేవత దొంతులమ్మ 92వ వార్షిక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఉదయం శ్రీ లక్ష్మి గణపతి హోమం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, ప్రత్యేక పూజలు, అలంకరణలు, అభిషేకాలు నిర్వహించారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ అమ్మవారిని దర్శనం చేసుకుని, అనంతరం లలిత సహస్ర పారాయణం, మంగళవారం ఉదయం 8 గంటల ఐదు నిమిషాల నుండి బుధవారం ఉదయం 8 గంటల ఐదు నిమిషాల వరకు 24 గంటలు శ్రీ దొంతులమ్మ అమ్మవారి దివ్యనామ గానామృతం "ఒందొంతులమ్మ జై జై, శ్రీదొంతులమ్మ జై జై" అనే అమ్మవారి ఏక నామము అమ్మవారి భక్త బృందం మరియు వివిధ భక్త సమాజముల వారితో జరిగింది. పట్టణ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ ఈరోజు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించింది, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి,మాజీ మేయర్ మోక వెంకటేశ్వరమ్మ మొదలగు భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు సైకం సోమశేఖర్, రంగనాయకులు పర్యవేక్షించారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి

## కెనరా బ్యాంక్ రూ. లక్ష విరాళం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** మాజీ సైనికులు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వీర జవానుల కుటుంబాల సంక్షేమానికి చేపట్టే కార్యక్రమాలకు ఉద్దేశించిన సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కెనరా బ్యాంక్ రూ. లక్ష విరాళం అందజేసింది. ఈ మేరకు బ్యాంకు ప్రతినిధులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు చేతుల మీదుగా విరాళానికి సంబంధించిన చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి కెనరా బ్యాంక్ రూ. లక్ష అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో వ్యక్తిగతంగా, సంస్థల తరఫున విరాళాలు అందజేయాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణకు అహర్నిశలు కృషిచేసిన సైనికుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి-2022 కార్యక్రమం ద్వారా రూ. 41.22 లక్షలను సమకూర్చి.. రాష్ట్రంలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌టీఆర్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని భవిష్యత్తులోనూ జిల్లాను ఇదే విధంగా ముందు వరుసలో నిలపాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. కార్యక్రమంలో సి.హెచ్. వినయ్ కుమార్ ఆచార్య, డిప్యూటీ జనరల్ మేనేజర్, సర్కిల్ ఆఫీసు కెనరా బ్యాంక్, విజయవాడ, జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సూపరింటెండెంట్ వై. ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.